


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 30, జూన్, 2023 | 16 పేజీలు


## జులై 8న వరంగల్‌కు ప్రధాని మోడి



*ప్రభాతవార్త- హన్మకొండ:*
తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడి టూర్ ఖరారైంది. జులై 8న వరంగల్‌లో నరేంద్రమోదీ పర్యటించనున్నారు. ఈ మేరకు ప్రధాని టూర్‌కు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈ పర్యటన సందర్భంగా కాజిపేట వ్యాగన్ ఓరలింగ్ సెంటర్, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ప్రధాని మోడి పర్యటన పురస్కరించుకొని రాష్ట్రష బిజెపి నేతలు భారీ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది.

2లో..

## ఆదివాసి గిరిజనులకు సీఎం తీపి కబురు



వివరాలు 2 లో..

- పోడు భూములకు పట్టాలివ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఈ నెల 30న ఆసిఫాబాద్ నుండి శ్రీకారం
- ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది



*వరంగల్ , ప్రభాతవార్త*
ఆదివాసీల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్ల నుండి పోడు పట్టాలకై నిరీక్షిస్తున్న గిరి పుత్రులకు సీఎం కేసిఆర్ తీపి కబురు అందించారు. ఈ నెల 30న కొమురం భీం ఆసిపాబాద్ జిల్లా నుండి దీనికి శ్రీకారం చుట్టనున్నారు. ఎన్నో ఏళ్లుగా గిరి పుత్రులు సాగు చేసుకుంటున్న పోడు భూముల కోసం ఎన్నెన్నో పోరాటాలు చేశారు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైలుకు వెళ్లారు, ఇప్పటికైనా పోరాటాలకు ఫలితం లభించినందుకు సంతోషమే కానీ ఎలాంటి అంక్షలు, షరతులతో రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను జారీ చేస్తుందోనని ఆదివాసులలో ఆందోళన మొదలైంది.

## ములుగు జిల్లాలో టిడిపి... పుంజుకోనుందా



- ▸▸ కాసాని జ్ఞానేశ్వర్ నేతృత్వంలో టిడిపి జోష్
- ▸▸ ములుగు జిల్లాలో పదిలంగా టిడిపి ఓటు బ్యాంకు
- ▸▸ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సెటిలర్స్ ఓట్లు ఎటువైపు ?



*ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :*
ఒకప్పుడు టిడిపికి కంచుకోటగా ఉన్న ములుగు జిల్లాలో తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం రానుందా ? కొన ఊపిరితో ఉన్న టిడిపికి తిరిగి జీవం పోసేందుకు కొంత మంది నాయకులు బాధ్యతలు తీసుకొని పార్టీని ప్రచారం చేస్తున్నారు. ములుగు ప్రాంతంలో మెజార్టీగా ఆంధ్ర సెటిలర్స్ ఉండగా అంతా టిడిపి వైపు ఉన్నారు. అయితే ప్రస్తుతం టిడిపి తిరిగి ములుగు జిల్లాలో కార్యకలాపాలు చేపడుతున్న తరుణంలో వారు టిడిపి మద్దతు ఇస్తారా లేదా అనేది వేచిచూడాల్సి ఉంది. తెలుగు దేశం పార్టీ పుంజుకుంటే ములుగు జిల్లాలో ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనేది చర్చనీయాంశంగా మారింది. కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఒక కొత్త జోష్ వచ్చింది. ములుగు జిల్లా కేంద్రంలో టిడిపి మినీ మహానాడు పెట్టగా, పార్టీ నాయకులు ఊహించిన దానికంటే ఎక్కువగానే కార్యకర్తలు, అభిమానులు సమావేశానికి హా జరయ్యారు.

▸▸ వివరాలు 2 లో..

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 29 ప్రభాతవార్త :*
2023-24 విద్యాసంవత్సరానికి ఎంబి ఎ,ఎంసీఏ ప్రవేశాల కోసం మే 26, 27తేదీలలో నిర్వహించిన టీఎస్ఐసెట్ -23 ఫలి తాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి టీఎస్ఐసెట్ - 23చైర్మన్, వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ విశ్వ విద్యా లయ కామర్స్ కళాశాల సెమి నార్ హాల్‌లో కన్వీ నర్ ఆచార్య పి.వరలక్ష్మీ, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస రావుతో కలిసి విడుదల చేశారు. మొత్తం 75925 అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకోగా, 70900మంది ప్రవేశ పరీక్ష రాసినట్లు, వారిలో 61092 మంది (86.17శాతం) అర్హత సాధించి నట్లు, అర్హత సాధించిన వారిలో బాలురు 29618, బాలి కలు 31473 మంది, ట్రాన్స్ జెండర్ ఒకరు ఉన్నారు.




## ఖాకీల నడుమ బీరన్న ఉత్సవాలు

- బోనమెత్తిన నగర మేయర్
- ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్, వివిధ పార్టీల నేతలు

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*
తొలిఏకదశి పండుగ అలాగే బీరన్న భోనాలు ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉరుసు కరీమాబాద్‌లో గల బీరన్నస్వామి ఆలయంలో బోనాల పండుగను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఏసిపి బోనాల కిషన్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు మధ్య ఈ బీరన్న ఉత్సవాలు గత ఏడాది కంటే ఎంతో ఉత్కంఠ నడుమ మూడు పార్టీల నేతలు అధికార పార్టీ ఎమ్మెల్యే నరేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొండా సురేఖ, బిజెపి రాష్ట్రష నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు వివిధ పార్టీల నేతలు ఒక్కసారిగా బోనాల ఉత్సవాలలో పాల్గొనగా ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం.....



# ములుగు జిల్లాలో టిడిపి పుంజుకోనుందా ?

ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఒకప్పుడు టిడిపికి కంచుకోటగా ఉన్న ములుగు జిల్లాలో తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం రానుందా ? కొన ఊపిరితో ఉన్న టిడిపికి తిరిగి జీవం పోసేందుకు కొంత మంది నాయకులు బాధ్యతలు తీసుకొని పార్టీని ప్రచారం చేస్తున్నారు. ములుగు ప్రాంతంలో మెజార్టీగా ఆంధ్ర సెటిలర్స్ ఉండగా అంతా టిడిపి వైపు ఉన్నారు. అయితే ప్రస్తుతం టిడిపి తిరిగి ములుగు జిల్లాలో కార్యకలాపాలు చేపడుతున్న తరుణంలో వారు టిడిపి మద్ధతు ఇస్తారా లేదా అనేది వేచిచూడాల్సి ఉంది. తెలుగు దేశం పార్టీ పుంజుకుంటే ములుగు జిల్లాలో ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనేది చర్చనీయాంశంగా మారింది. కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఒక కొత్త జోష్ వచ్చింది. ములుగు జిల్లా కేంద్రంలో టిడిపి మినీ మహానాడు పెట్టగా, పార్టీ నాయకులు ఊహించిన దానికంటే ఎక్కువగానే కార్యకర్తలు, అభిమానులు సమావేశానికి హాజరయ్యారు. దీనితో ములుగు జిల్లాలో టిడిపి పార్టీ అభి మానులు, కార్యకర్తలు ఇంకా పదిలంగానే ఉన్నారనే ధీమాను ఆ పార్టీ జిల్లా స్థాయి నాయకులు వ్యక్తం చేశారు. ములుగు ప్రాంతంలో ఒకప్పుడు తెలుగు దేశం పార్టీకి ఎంతో బలం ఉండేది. బలమైన నాయకులు, మెజార్టీ కార్యకర్తలు ఉండేవారు. అజ్మీర చందూలాల్ మొదలుకొని సీతక్క, గరికపాటి మోహన్ రావు, తుమ్మల హరిబాబు, మల్క రమేష్ లతోపాటు అనేక మంది నాయకులు ములుగు ప్రాంతంలో టిడిపిలో ఓ వెలుగు వెలిగిన వారే. సుమారు 20 సంవత్సరాల పాటు తెలుగు దేశం పార్టీ ములుగు ప్రాంతంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని పార్టీని నిలబెట్టారు. ప్రధానంగా వివిధ నక్సల్స్ గ్రూపుల నుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. అయినా టిడిపిని విడిచిపెట్టకుండా పార్టీని బలోపేతం చేసి పార్టీ అధిష్టానం వద్ద తమ సత్తాచాటుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో మలిదశ ఉద్యమం రావడం కేసిఆర్ నేతృత్వంలో ఉద్యమం ఉధృతరూపం దాల్చడంతో ములుగు ప్రాంతం లోని నాయకులు అనేక మంది టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో ములుగు ఏరియాలో టిడిపి నాయ కులు రోజురోజుకు తగ్గిపోయారు. 2014 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడంతో తెలంగాణలో టిడిపి కనుమరుగై పోయింది. ములుగు జిల్లా లో సైతం టిడిపి క్యాడర్ ఉన్నప్పటికీ లీడర్లు లేకపోవడంతో కొద్దిరోజుల తరువాత మెజారిటీ కార్యకర్తలు టిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలలో చేరారు. ఇక అప్పటి నుండి రాష్ట్రంతో పాటు వివిధ జిల్లాల్లో తెలుగు దేశం పార్టీ కనుమరుగైపోయింది. టిడిపి జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు కూడా ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి బలోపేతానికి కృషిచేసి మొదటి సారి అధికారంలోకి రావడం జరిగింది. ఇప్ప అప్పటి నుండి తెలంగాణపై దృష్టి పెట్టకపోవడంతో నామ మాత్రంగా పార్టీ ఉంది. దాదాపు తొమ్మిదేళ్ల తరువాత తిరిగి అసెంబ్లీ ఎన్నికల ముందు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్‌కు పార్టీ పగ్గాలు అప్పజెపా ్పరు. అందులో భాగంగానే ములుగు ప్రాంతంలో పార్టీని బలోపేతం చేసేందుకు గాను ములుగు పట్టణ కేంద్రంలో మినీ మహానాడు సభను ఏర్పాటు చేసి సక్సెస్ అయ్యారు. దీనితో ములుగు ప్రాతంలో ఉన్న టిడిపి అభిమానులు, కార్యకర్తల్లో కొంత ఊరట కలిగినట్లు పలువురు పేర్కొంటున్నారు.

# తెలంగాణ ఐసెట్ ఫలితాలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 29 ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** 2023-24 విద్యాసంవత్సరానికి ఎంబిఎ/ ఎంసీఏ ప్రవేశాల కోసం మే 26, 27తేదీలలో నిర్వహించిన టీఎస్ఐసెట్ -23 ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి టీఎస్ఐసెట్ -23చైర్మన్, వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటి కొండ రమేష్ విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్‌హాల్‌లో కన్వీనర్ ఆచార్య పి.వరలక్ష్మి, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివా సరావుతో కలిసి విడుదల చేశారు. మొత్తం 75925 అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకోగా, 70900మంది ప్రవేశ పరీక్ష రాసినట్లు, వారిలో 61092మంది(86.17శాతం) అర్హత సాధించినట్లు, అర్హత సాధించిన వారిలో బాలురు 29618, బాలికలు 31473మంది, ట్రాన్స్‌జెండర్ ఒకరు ఉన్నారు. మొదటి 20ర్యాంకులు వెల్లడించగా వీరిలో మొదటి ర్యాంకు హుజుర్‌నగర్‌కు చెందిన నూకల శరణకుమార్, రెండవ ర్యాంకు హైదరాబాద్-




నగులపాలి సాయినవీన్, మూడవ ర్యాంకు హైదరాబాద్‌కు చెందిన రవితేజ సజ్జ, నాల్గవ ర్యాంకు హైదరాబాద్‌కు చెందిన ఫని ధనుష్, ఐదవ ర్యాంకు సూర్యాపేటకు చెందిన గోపి మల్లికంటి, ఆరవ ర్యాంకు నల్గొండకు చెందిన తిరుగుడు సుమంత్‌కుమార్, ఏడవ ర్యాంకు వేముల వాడకు చెందిన ఆయచితుల నితీష్ కుమార్, ఎనిమిదవ ర్యాంకు సికింద్రాబాద్‌కు చెందిన వేదాంతం సాయి వెంకట కార్తిక్, 9వర్యాంకు గుంటూరుకుచెందిన నాగసాయి కృష్ణవంశీ, 10వ ర్యాంకు మంచిర్యాల బైరి సాయిగణేష్, 11వ ర్యాంకు ఏలూరు కొమరపు భాను ప్రసన్న, 12వ ర్యాంకు సూర్యాపేట ఇరువంటి సంతోష్‌కుమార్, 13ర్యాంకు కాకినాడకు చెందిన నందిపాటీ వీరస్వామి, 14వ ర్యాంకు హుజుర్‌నగర్‌కు చెందిన ఉప్పల కౌశిక, 15వ ర్యాంకు మల్కాజ్‌గిరి మండవ హనీష్ సత్య, 16వ ర్యాంకు హైదరాబాద్‌కు చెందిన హన్వీరెడ్డి, 17వ ర్యాంకు మల్కాజ్‌గిరి రాంపల్లి ఈశ్వర అశోక్, 18వ ర్యాంకు మేడపల్లి రావూరు ఆశిష్ అభినవ్, 19వ ర్యాంకు భద్రాద్రి కొత్తగూడెం పోగు విశ్వతేజ కరకగూడెం, 20వ ర్యాంకు ముషిరాబాద్ బెంనేహల్లి సనుభోగా నూతన్‌కుమార్ ఉన్నారు. మరిన్ని వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్.నరసింహచారి, ఆచార్య పి.అమరవేణి, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, ఆచార్య వై.వెంకయ్య, ఆచార్య పి.కృష్ణమాచారి, డా.ఎం.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులకు సీఎం తీపి కబురు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**ఆదివాసీల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్ల నుండి పోడు పట్టాలకై నిరీక్షిస్తున్న గిరి పుత్రులకు సీఎం కేసిఆర్ తీపి కబురు అందించారు. ఈ నెల 30న కొమురం భీం ఆసిపాబాద్ జిల్లా నుండి దీనికి శ్రీకారం చుట్టనున్నారు. ఎన్నో ఏళ్లుగా గిరి పుత్రులు సాగు చేసుకుంటున్న పోడు భూముల కోసం ఎన్నెన్నో పోరాటాలు చేశారు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైలుకు వెళ్లారు, ఇప్పటికైనా పోరాటాలకు ఫలితం లభించినందుకు సంతోషమే కానీ ఎలాంటి అంక్షలు, షరతులతో రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను జారీ చేస్తుందోనని ఆదివాసులలో ఆందోళన మొదలైంది. పట్టాలను ఏ పద్ధతిలో జారీ చేస్తారో చేసే ముందు మా అనుమానాలను నివృత్తి చేస్తే బాగుంటుందని పలువురు ఆదివాసి నేతలు కోరుకుంటున్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కాబట్టి ఆదివాసీలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకు నేందుకు ఈ నిర్ణయం తీపుకున్నాడేమోనని, పూర్తిస్థాయిలో అర్హులైన ఆదివాసీలందరికి పట్టాలను పంచుతారా లేక మభ్య పెట్టి ఓట్ల రాజకీయానికి తెర తీసున్నాడా, అని పలువురు నేతలు, గిరి పుత్రులు వారి అభిప్రాయాలను, అనుమానాలను వెలుబుచ్చుతున్నారు.





# జులై 8న వరంగల్‌కు ప్రధాని మోడి

ప్రభాతవార్త- హన్మకొండ:



**మొదటి పేజి తరువాయి :** తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడి టూర్ ఖరారైంది. జులై 8న వరంగల్‌లో నరేంద్రమోదీ పర్యటించ నున్నారు. ఈ మేరకు ప్రధాని టూర్‌కు సంబంధజంచిన షెడ్యూల్ ఖరారైంది. ఈ పర్యటన సందర్భంగా కాజీపేట వ్యాగన్ ఓరలింగ్ సెంటర్, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ప్రధాని మోడి పర్యటన పురస్క రించుకొని రాష్ట్ర బిజెపి నేతలు భారీ ఏర్పాట్లు చేయాలని నిర్ణ యించింది. రాష్ట్ర బిజెపిలో తాజా పరిణామాల నేపథ్యంలో ప్రధాని తెలంగాణ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. మరోవైపు 8న హైదరాబాద్‌లో జేపి నడ్డా అధ్యక్షతన జరగాల్సిన 11 రాష్ట్రల బిజెపి అధ్యక్షులు సమావేశం వాయిదా పడింది.

# ఖాకిల నడుమ బీరన్న ఉత్సవాలు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



**మొదటి పేజి తరువాయి :** తొలిఏకదశి పండుగ అలాగే బీరన్న భోనాలు ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉరుసు కరీమాబాద్‌లో గల బీరన్నస్వామి ఆలయంలో బోనాల పండుగను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఏసిపి బోనాల కిషన్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు మధ్య ఈ బీరన్న ఉత్సవాలు గత ఏడాది కంటే ఎంతో ఉత్కంఠ నడుమ మూడు పార్టీల నేతలు అధికార పార్టీ ఎమ్మెల్యే నరేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొండా సురేఖ, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు వివిధ పార్టీల నేతలు ఒక్కసారిగా బోనాల ఉత్సవాలలో పాల్గొనగా ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొనగా పోలీసుల సమన్వయంతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నరేందర్, పెద్ద ఎత్తున మహిళలు బీరన్న బోనం ఎత్తుకోగా పోతరాజుల విన్యాసం, డప్పు చప్పుళ్ళ, కోలాటాలతో ఊరేగింపుగా ప్రజలతో కలిసి బీరన్న దేవాలయం వరకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర నియోజకవర్గ ప్రజలందరు సు:ఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆ బీరన్న స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో నియోజకవర్గం మరింత అద్భుతంగా అభివృద్ధి చెందాలని ఆదేవున్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, సీఐలు, ఎస్ఐలు ట్రాఫిక్ సీఐ ఉత్సవ కమిటీ బాధ్యులు, నిర్వాహకులు, డివిజన్ల అద్యక్షులు, ముఖ్య నాయకులు, బీరన్నస్వామి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి

## పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లాలో ఇన్స్పెక్టర్లుగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు డిఎస్పీలుగా పదోన్నతి పొందిన రాజశేఖర్ రాజు,శ్రీనివాస్‌లు బుధ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌ను కలువగా పదోన్నతి పొందిన అధి కారులను అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు.పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అన్నారు.

# మృతుడి భ్యార్యను అప్పగించాలని అందోళన

**బయ్యారం జూన్ 29 ప్రభాతవార్త :**
గార్లమండలం పిన్‌రెడ్డి గూడెంకు చెందిన గుగులోత్ అరుణ్ చావుకు బార్యయే కారణమని మృతిడి బార్యయైన అఖిలను అప్పించాలని బయ్యారం ప్రదాన రహదారిపై మృతిడి బందువులు గురువారం రోడ్డుపై బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మృతిడి బార్యను అప్పగించాలని డిమాండ్ చేశారు. 3రోజుల క్రితమే అరుణ్ బీరుతాగిన దానిలో క్రిమిసంహారక మందు బార్యకలిపిందని బందువుల అరోపణ వైద్యం కోసం ఖమ్మం తీసుకుని పోగా అక్కడి నుండి హైదరాబాద్ కుమెరుగైన వైద్యంకోసం తీసుకుని పోయినా ఫలితం దక్కలేదు. అరుణ్ మృతి చెందాడు. అరుణ్‌ను గురువారం తమ స్వగ్రామమైన పిన్‌రెడ్డి గూడెంకు తీసుకుని వస్తున్నారు బార్య అఖిలను కూడా తీసుకునివస్తుండగా అమే బందువు బయ్యారం పోలీస్ స్టేషన్‌లో అఖిలకు ప్రమాదం ఉందని పిటిషన్ ఇవ్వడంతో హైద రాబాద్‌నుండి అంబులెన్స్‌లోనే వస్తున్న అఖిలను బయ్యారం పోలీస్‌లు అపి అఖిలను స్టేషన్‌కు తరలించి శవంతో ఉన్నఅంబులెన్స్‌ను, తీసుకుని



పోవాల్సిందిగా చెప్పగా మృతిడి బందువులు నిరాకరించడమే గాక మృతిడి బార్యవస్తేనే శవాని తీసుకుని పోతమని మొండికి వేసి రస్తారో చేశారు. అయితే అఖిలకు ప్రమాదం ఉన్నందున సాద్యం కాదని అవసరమైతే తమ పోలీస్‌బందోబస్తుతో తీసుకుని వస్తామని లేదంటే ఎవ్వరైనా తమకు పూర్తి హామీ పత్రం ఇస్తే పంపుతామని అనడంతో ఎవ్వరూ ముందుకు రాలేదు కదరదు అని పోలీస్‌లు తెగేసి చెప్పడంతోపాటు చట్టం గురించి కూడా వివరించడంతో రోడ్డుపై బైఠాయించిన బందువులు అందోళనవిరమించారు .శవంతో ఉన్న అంబెన్స్‌ను తీసుకుని వెళ్లారు.

# ప్రపంచవ్యాప్తంగా 224 దేశాలలో లయన్స్‌క్లబ్ సేవలు

## - లయన్స్‌క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ ప్రభాకర్‌రెడ్డి






**నేరేడుచర్లటౌన్ జూన్ 29 ప్రభాతవార్త**
ప్రపంచవా ్యప్తంగా 224 దేశాలలో 46వేల క్లబ్‌లతో లయన్ ్సక్లబ్ సేవలందిస్తుందని లయన్ ్స క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం నేరేడు చర్లలోని ఎస్ఆర్ ఫ్రైడ్ ఫంక్షన్‌హాల్‌లో లయన్స్‌క్లబ్ 23వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మాజీ గవర్నర్ యానాల మోహన్ రెడ్డితో పాల్గొని మా ట్లాడుతూ ప్రపంచ వ్యాప్త ంగా అన్ని వర్గాల వారి అభివృద్ధికోసం విశిష్ట సేవలందిస్తూ సేవా కార్యక్రమాలలో లయన్స్‌క్లబ్ ముందుందన్నారు. సేవా కార్య క్రమాలు లక్ష్యంగా పని చేస్తుందన్నారు. నేరేడుచర్ల లయన్ ్సక్లబ్ విశేషమైనసేవలందిస్తూ ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు పొందిందని కొని యాడారు. గతంలో లయన్స్‌క్లబ్ సభ్యత్వాలు తీసుకోవాలంటే వెనుకంజ వేసేవారని కానీ నేడు క్లబ్ చేపడుతున్న సేవా కార్య క్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదట నూతనంగా ఎన్నికైన చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిలకర రామ స్వామి, కోశాధికారి లింగనబోయిన రామకృష్ణలతో పాటు డైరెక్టర్లను నూతనంగా సభ్యత్వాలు తీసుకున్నవారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త రావులపల్లి ప్రసాద్ కుటుంబ సభ్యులు అవంతి పురంలోని అంధ పాఠశాలకు రూ.50వేల విలువైన సరుకులను విరాళంగా ఇవ్వగా అందజేశారు. నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సమావేశంలో లయన్స్‌క్లబ్ రీజనల్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్, ఇన్‌స్టాలేషన్ చైర్మన్ పాశం రవీందర్‌రెడ్డి, జిల్లా జాయింట్ ట్రెజరరీ జిల్లా దశరథ, జిల్లా చైర్‌పర ్సన్ బట్టు మధు, మాస్టర్ ఆఫ్ సర్మనిసుందరి నాగయ్య, లయన్ ్సక్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, ఛార ్టర్ ప్రెసిడెంట్ కొణత ం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, సుంకర క్రాంతికుమార్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, సభ్యులు సూరిబాబు, భువనగిరి అంజయ్య, గుండా సత్యనారాయణ, కట్ట శ్రీనివాసరెడ్డి, నాగేశ్వం

# ఘనంగా తొలి ఏకాదశి, బక్రీద్ పర్వదిన వేడుకలు



**హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**
మండలంలోని వేపలసింగారం మిట్టగూడెం గ్రామపంచాయితీ పరిధిలో బక్రీద్ పర్వదినం సందర్భంగా శాసన సభ్యుడు శానంపూడి సైదిరెడ్డి ఈద్గా వద్ద ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తదనంతరం ఈద్గా వద్ద స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసి ముస్లిం కబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత ్వం లోనే తెలంగాణ సమాజంలో అసలైన సెక్యులరిజం వర్ధిల్లు తుందని, రెండు మతాల పర్వదినాలు ఒకేరోజు రావడం చాలా సంతోష మని, ప్రజలందరు కలిసి మెలిసి పర్వదినాలను ఆనందంగా జరుపుకున్నారని అన్నారు. తెలంగాణలో ఎల్లపుడు గంగ, జమున తహసిబ్ వికసిస్తుందని తెలియజేస్తూ ఈ సందర్భంగా ప్రజలందరికీ తొలి ఏకాదశి, బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, గ్రామసర ్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, పిఏసి ఎస్ చైర్మన్ రాధాకృష్ణమూర్తి, బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, దేవాలయ చైర్మన్ వెంకటరెడ్డి, వీరారెడ్డి, ముస్లిం సోదరులు షేక్ మీరా సాహెబ్, షేక్ బాబు, షేక్ హబీబ్ మౌలానా, షేక్ సైదా, షేక్ రహీం, షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, షేక్ ఖాదర్, షేక్ మౌలాలి, షేక్ అలీ, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార ్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## అనుమానస్పదస్థితిలో వ్యక్తి మృతి



**నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త**
మండలంలోని మహేశ్వరం శివారు అమృనాయక్‌తండాకు చెందిన గుగులోతు భూషణ్ అనే వ్యక్తి గురువారం గ్రామంలోని వైకుంఠ దామంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇదిలా ఉండగా మృతుని తలమీద బలమైన గాయమై రక్తస్రావం జరిగింది. కాగా స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే మృతున్ని ఎవరో కొట్టి చంపి అనంతరం ఉరివేసి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## తవేరా యూనియన్ కమిటీ ఎన్నిక



**నల్లబెల్లి, జూన్ 29, ప్రభాతవార్త**
నల్లబెల్లి మండల కేంద్రంలో తవేరా యూనియన్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెండ్యాల అమర్, క్యాషియర్‌గా కోరిక రమేష్, గౌరవ అధ్యక్షులుగా మోర్తాల రాజు, కార్యదర్శిగా గాజుల గణేష్, ఉపాధ్యక్షులుగా జె. సతీష్‌లను ఎన్నుకున్నట్లు ఒక ప్రటన ద్వారా తెలియజేశారు.

## ఎస్‌బిఐ బ్యాంకులో చోరికి యత్నం



**బయ్యారం జూన్ 29 ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకులో చోరికి మైనరు బాలుడు యత్నించాడు. గురువారం రాత్రి 9గంటల సమయంలో బయ్యారంకు చెందిన మైనరుబాలుడు బ్యాంకు వెనకబాగాన ఉన్న తలుపులను తాళాలలను గడ్డపారతో తొలగించి లోపలికి ప్రవేశించి మేనేజర్ ఉన్న గదిలోకి కూడా వెళ్లి అక్కడ ఉన్నబీరువాలను తీసే ప్రయత్నం చేసినా సాద్యం కాలేదు. బ్యాంకుకు సంబందించిన ఏవస్తువులు కూడా చోరికి గురికాలేదు. చోరికి యత్నించిన మైనరు బాలుడు సిసి కెమేరాలకు చిక్కాడు. అ మైనరుబాలుడిని స్టేషన్‌కు తీసుకుని పోయి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు బాలుడిని హోంకు తరలిస్తారు. ఎస్ఐ రమాదేవి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంప్రదాయసిద్దంగా బక్రీద్

**నేరేడుచర్లటౌన్ జూన్ 29 ప్రభాతవార్త**
బ క్రీద్ పండుగను నేరేడుచర్లలో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో సాం ప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. నేరేడుచర్లలోని పరిసర ప్రాంతాల ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి స్థానిక మిర్యాలగూడ రోడ్డులోని ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం ఒకరికొకరు బ క్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లింకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిత్రులకు విందు భోజనాన్ని ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నవీన్‌కుమార్ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

## వైభవంగా తొలి ఏకాదశి

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త**
స్థానిక షిర్డీ సాయిమందిరంలో హిందు సాంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి ఏకాదశి పండుగ సందర్భంగా గురువారం అర్చకులు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించి తొలి ఏకాదశి విశిష్టతనుభక్తులకు తెలిపారు. ఈ సందర్భంగా బాబా మందిరంలో ప్రాతః కాల సమయంలో హారతి, అలంకరణ, విశేష పూజ మంత్రపుష్ప నీరాజనం, తదుపరి మహిళ భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం పఠించారు. తదుపరి మ ధ్యాహ్న హారతి, తీర్థప్రసాదములు, అన్నప్రసాదములు స్వీక రించారు. ఈ కార్య క్రమంలో త్రిపురమళ్ల అంజయ్య, సెక్రటరీ ఒరుగంటి నాగేశ్వర రావు, ట్రెజరర్ తొడుపునూరి శేఖర్, త్రిపురమళ్ల నాగలక్ష్మి, ఒరు గంటి రాజ్యలక్ష్మి, తొడుపునూరి విజయలక్ష్మి, కళ్యాణి, వంకాయల పద్మ, లక్ష్మి, ఆత్కూరి సీత, వూరె వసంత, వంకాయల లక్ష్మి, గుండా ఝాన్సీ , మాశెట్టి పద్మ, శ్రీలక్ష్మి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో జిల్లా ఎస్పీ డా.వినీత్





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఎస్పీ దంపతులకు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో ఎస్పీకు వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించి శ్రీస్వామి వారి మెమోంటోను బహూకరించారు. అదేవిధంగా శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ గావించారు.



## తెలంగాణ ఉద్యమగానం మూగబోయింది

**-సాయిచంద్‌కు నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు**

**ఖమ్మం, ప్రభాతవార్త** : తెలంగాణ ఉద్యమ కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ హఠాన్మరణంతో ఉద్యమగానం మూగబోయింది. బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణచైతన్య అన్నారు. ఖమ్మం నగరంలోని గట్టయ్యసెంటర్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ తాతా మధు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య సాయిచంద్ ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ హైదరాబాద్‌లో బుధవారం సాయిచంద్ గుండెపోటుతో మరణిచడం బాధకరమన్నారు. విద్యార్థి దశ నుంచే సాయిచంద్ ఉద్యమంలో భాగమయ్యారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసుకునేందుకు తన వంతుగా గళమెత్తి ప్రజల్ని చైతన్యం చేశారని తెలిపారు.



# పూర్వ విద్యార్థుల కృషితో అపూర్వ పాఠశాల నిర్మాణం



**-అక్షరాల నేర్పిన పాఠశాల పునఃనిర్మాణానికి పూనుకున్న పూర్వ విద్యార్థులు**

**-దుమ్ముగూడెంలో సీఎస్ఐ పాఠశాల నూతన పాఠశాల భవనాన్ని నిర్మించిన పూర్వవిద్యార్థులు**

**-జూలై 09న ప్రారంభానికి సిద్ధమైన పాఠశాల**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాలను చూసి పాఠశాలను శిథిలావస్థకు చేరి నేలమట్టం అవ్వడంతో చలించిపోయిన పూర్వ విద్యార్థులు చెయ్యి .. చెయ్యి కలిపి పాఠశాలకు నూతన భవనం నిర్మించాలనే సంకల్పంతో తొలి అడుగును వేసి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. వివరాలలోకి వెళితే ... దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల పూర్తిగా శిథిలమై విద్యార్థులకు నిలువ నీడ లేని పరిస్థితిలో అక్కడ విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు దుమ్ముగూడెం హై స్కూల్‌లోని ఒక గదిలో తాత్కాలికంగా విద్యనభ్యసిస్తూ ఉండటాన్ని చూసిన పూర్వ విద్యార్థులు కొర్రపాటి సూర్యప్రకాషరావు (రాము), యమాని, శణ్ముఖరావు, ఎం.డీ.జానిపాషా, భాగ్యలక్ష్మీలు తాము చదివిన పాఠశాలను పునఃనిర్మించాలని సంకల్పించారు. 1985వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న ఆ పూర్వ విద్యార్థులు సీఎస్ఐ పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేసి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి తమతో పాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు సీఎస్ఐ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల అందరిని సంప్రదించి వారి సహాయ సహకారాలు తీసుకుని సుమారు రూ.10లక్షల వ్యయంతో పాఠశాలను నూతన భవనాన్ని నిర్మించారు. అట్టి భవనం జూలై 09వ తేదీన ప్రారంభించడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థానాలకు ఎదిగారు. గత 60,70 సంవత్సరాల క్రితమే సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల దుమ్ముగూడెం గ్రామంలో ఉంది. కాలక్రమేణా పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకరంగా మారిన ఈ సమయంలో పూర్వ విద్యార్థులు చూపిన చొరవ ఆదర్శంగా నిలిచింది. పూర్వ విద్యార్థులచే నిర్మించబడిన ఈ పాఠశాల అపూర్వ పాఠశాలగా గుర్తింపు పొందనుంది. ఎంతో మంది పూర్వ విద్యార్థులకు చైతన్యాన్ని తీసుకువచ్చి తాము చదివిన పాఠశాలలో మౌళిక వసతులు కానీ, విద్యార్థులకు సౌకర్యం కలిగించే అభివృద్ధి పనులకు గాని, విద్యార్థులకు విద్యనభ్యసించేందుకు ఉపయోగ పడే పరికరాలు కానీ, పుస్తకాలు కానీ ఇచ్చేందుకు ఎంతో దోహదం కలిగిస్తాయి. పాఠశాలలో కూర్చొని చదువుకునేందుకు నిలువ నీడ లేక ఉన్న సీఎస్ఐ పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఈ పాఠశాలను నిర్మించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. వీరిని ఆదర్శంగా తీసుకుని తాము చదువుకున్న పాఠశాలకు గానీ, గ్రామానికి గానీ మంచిని చేయాలనే సంకల్పం అందరిలో కలుగుతుందని ఆశిద్దాం.

**-దాతలు సహకరించాలి**

దుమ్ముగూడెం గ్రామంలో శిథిలావస్థమైన సీఎస్ఐ పాఠశాలను పునఃనిర్మించడానికి నూతన భవన నిర్మాణానికి సుమారు రూ.10లక్షలు ఖర్చు పెట్టామని, పూర్వ విద్యార్థులు, సహకారంతో ఇప్పటి వరకు సుమారు రూ.7లక్షలు అందాయని, ఇంకా రూ.3లక్షల వరకు అందాల్సి ఉందని,అందుకు మనస్సున్న దాతలు సహకరించాలని ఈ నిర్మాణానికి పూనుకున్న పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాలకు యామని షణ్ముకరావు 772002288 నెంబర్‌కు దాతలు సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్

**- మాజీ ఎమ్మెల్యే కూనంనేని**



**కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 29 – ప్రభాతవార్త:**

త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం పట్టణ పరిధిలోని బోడగుట్ట, రుద్రంపూర్ ఈద్గా, మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకు అతీతంగా జరుపుకోవడం హర్షనీయమని అన్నారు. రాగద్వేశాలు విడనాడి ప్రతీ ఒక్కరు సామరస్య భావాలతో కలిసిమెలిసి జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నయీం ఖురకేషి, ఇర్ఫాన్, రజాక్, ముక్తియార్, జాహెద్, షాబుద్దీన్, షకీల్, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య పాల్గొన్నారు.

## కార్యశాలలో పాల్గొన్న కేయూ అధ్యాపకులు డా.శ్రీనివాస్



**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 29 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ మైక్రో బయాలజి విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ శ్రీనివాస్ ముంజుం జూన్ 28, 29తేదీన హైదరాబాద్ హోటల్ మర్రిగోల్డ్‌లో జరిగిన యుకె- ఇండియా గ్లోబల్ వేల్స్ కర్యశాలకు హాజరైనారు. కేయూ, ఓయూ, సెంటర్ ఫర్ మైక్రోబియాల్ ఫెర్మెంటీషణ్,హైదరాబాద్ వేల్స్ గ్రూప్ యూనివర్శిటీ అబెర్యస్త్వ్యత్ యూనివర్శిటీ ఈ కార్యశాలలో ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యశాల ద్వారా, ఇరుదేశాల మధ్య, విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్యంలో గ్రీన్ ఎనర్జీ బయో ఫ్యూయల్స్ పై పరివోధనలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. రెండురోజుల కార్యశాలతో మరిన్ని పరిశోధనలు, మార్పిడిలకు అవకాశం ఉంటుందని డాక్టర్ ముంజుం శ్రీనివాస్ తెలిపారు.

# రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి




ప్రభాతవార్త- హన్మకొండ:
రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే అరూరికి వినతిపత్రం అందజేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య జెఎసీ నాయకులు హన్మకొండ హంటర్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌కి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి, కేటిఆర్ దృష్టికి తీసుకొని వెళ్లానని, రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ అధ్యక్షులు గోపు జైపాల్‌రెడ్డి, మర్రి యాదవరెడ్డి, రావుల నర్సింహారెడ్డి, పత్తి సంపత్‌రెడ్డి, రెంటాల కేశవరెడ్డి, రాదారపు సంజీవరెడ్డి, దాసరి కేశవరెడ్డి, నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గంగాభవాని ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరూరి

పర్వతగిరి, జూన్ 29, ప్రభాతవార్త
పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన గంగా భవాని ఉత్సవాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ పు:ణ నిర్మాణానికి 50వేల రూపాయలు విరాళంగా కుల పెద్దలకు అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు యాదవ కులస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఆరూరి



పర్వతగిరి, జూన్ 29, ప్రభాతవార్త
పర్వతగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన నీల పద్మ ఇటీవల గుండె పోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గురువారం పరామర్శించారు. అనంతరం బూర్గుమల్లమ్మ గ్రామానికి చెందిన టాకూర్‌ఉపాన్‌బాయ్, రాంపల్లి చెన్నయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించిన అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్, ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ ఉండగా వారి గృహానికి వెళ్లి వారిని పరామర్శించారు. వీరి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రగతిశీల శక్తుల ఐక్యతతోనే సనాతన ఫాసిస్టు దాడులను ఎదుర్కోవాలి




ప్రభాతవార్త- హన్మకొండ:
ప్రగతిశీల శక్తుల ఐక్యతతోనే సనాతన ఫాసిస్ట్ దాడులను ఎదుర్కోవాలని విసికే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.జిలుకర శ్రీనివాస్ అన్నారు. గురువారం చంద్రశేఖర్‌ఆజాద్‌పై హత్యాయత్నాన్ని ప్రజాసంఘాలు ఖండించారు. భారతదేశంలో హేతువాదులు అంబేద్కర్ వాదులు, ప్రగతిశీలవాదులపై సనాతన ఫాసిస్ట్, ఆర్ఎస్ఎస్ మతోన్మాధ శక్తులు చేస్తున్న దాడులు, హత్యలను ప్రగతిశీల వాదులు ఐక్యతతో ఎదుర్కోవాలని విముక్త చిరుతల కక్షి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.జిలుకర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఉత్తర ప్రదేశ్‌లో భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు, ఆజాద్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆజాద్‌పై ఆర్ఎస్ఎస్, బిజెపి గుండాలు జరిపిన హత్యాయత్నాని ఖండిస్తు హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో గురువారం ప్రజా సంఘాలు చేసిన నిరసన కార్యక్రమంలో జిలుకర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.

## తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రికి వినతి



ఎద్యుకేషన్ కేయూ, జూన్ 29 ప్రభాతవార్త
యూనవర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గురువారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రిని కేయూ కామర్స్ డిపార్ట్‌మెంట్ వద్ద కలవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356మందిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో అభినందనలు తెలియచేస్తూ వినతిపత్రం అందచేశారు. ఇందుకు లింబాద్రి స్పందిస్తూ పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల పర్సనల్ డేటాను జూన్ 2023నాటికి పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులుగా ఉన్న వారి సమాచారాన్ని తెప్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డా.శ్రీధర్‌కుమార్ లోధ్, కో.చైర్మన్ జరుపుల చందులాల్, డా.వీకటి శ్రీనివాస్, డా.సుచరితపాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పరిపాలన విభాగంలో రాపెల్లి వెంకటేష్‌కు డాక్టరేట్



ఎద్యుకేషన్ కేయూ, జూన్ 29 ప్రభాతవార్త :
కేయూ ప్రభుత్వ పరిపాలన విభాగంలో రాపెల్లి వెంకటేష్‌కు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డా.రాపెల్లి వెంకటేష్ ఎంపవర్మెంట్ ఆఫ్ విమెన్ త్రు మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గారంటి స్కీం ఇన్ తెలంగాణ స్టేట్ - ఏ కేస్ స్టడీ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ అనే పరిశోధన గ్రంథాన్ని రిటైరెడ్ ప్రొ.గాదెపాని వర్మ వేక్షణలో పూర్తిచేశారు. వేముల వాడకు చెందిన డా.రాపల్లి వెంకటేష్‌కు ప్రభుత్వ పరిపాలన విభాగపు అధ్యాపకులు, అధ్యా పకేతర సిబ్బంది విద్యార్థులు స్కాలర్లు, కుటుంబ సభ్యులు, మిత్రులు, అభినందనలు తెలియచేశారు.






## సాయిచందర్ పార్థీవ దేహానికి ఘన నివాళ్లర్పించిన మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త- హన్మకొండ:
తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ హఠాన్మరణం బాదాకరమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అంతకు ముందు గుండెపోటుతో మృతిచెందిన సాయిచందర్ మృతదేహానికి ఎర్రబెల్లి ఘన నివాళ్లర్పించారు. వారి మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాడ సుబూతి, సంతాపం తెలిపారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చీఫ్‌విప్



ప్రభాతవార్త-హన్మకొండ:
ఎక్సైజ్ కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని తొలి ఏకాదశి సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్‌, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరు ఆ య ు రా ో గ్ య ల తో సు:ఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## లింబాద్రిని కలిసిన పార్ట్‌టైం అధ్యాపకులు



ఎద్యుకేషన్ కేయూ, జూన్ 29 ప్రభాతవార్త :
కేయూ పార్ట్‌టైం లెక్చరర్స్ ప్రొ.ఆర్.లింబాద్రిని కేయూలో కలిశారు. ఈసందర్భంగా ప్రొ. లింబాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లుతానని, క్యాబినెట్ సబ్ కమిటీకి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించడపట్ల పార్ట్ టైం లెక్చరర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోల్తికిరణ్‌గౌడ్, డా.భాగ్యమ్మ, డా.కిరణ్‌కుమార్, డా.సుధీర్‌కుమార్, డా.రాజేందర్, డా.రవీందర్, డా.కుమారస్వామి, డా.విజయ, డా.సుజాత, డా.వినోద్, డా.కవిత, నాగరాజు,రజని, రవికుమార్, సత్తమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త

పట్టణంలో గౌసియా మసీద్ యందు ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ పండుగను జరుపుకున్నారు. త్యాగ పురుషుల త్యాగాల ఫలితమే బక్రీద్ పండుగ హజ్రత్ ఇస్మాయిల్ సలాం ఇబ్రహీం సలాం వారి యొక్క త్యాగాల నిదర్శనంగా దేవుని ఆజ్ఞ ప్రకారం సోదరులందరు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటూ పేదలకు అన్నదానాలు డబ్బు దానం, మాంసా గానం చేస్తారు. ప్రత్యేక నమాజ్ ఈద్ ఉల్-అజా చదువుకొని ముస్లిం కబరస్థాన్లో చనిపోయిన ముస్లింలకు వారి సమాధులపై పూలతో వారి ఆత్మకు శాంతిచేకూరేలా దేవునితో ప్రార్థిస్తారు. ఈ కార్యక్రమంలో గౌసియా, మజీద్ ఇమామ్, మహమ్మద్ ఇర్ఫాన్, తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, నాయబ్ రసూల్ మహమ్మద్ రఫీ, నర్సంపేట మండల కోఆర్డన్ నెంబర్ చాంద్‌పాషా, మజీద్ నిర్వాహకులు మహమ్మద్ సాదిక్, మహమ్మద్ నన్నేమియా సర్వర్‌మియా తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురంలో..

ముస్లిం మైనార్టీ సోదరుల ఆరాధ్య పండుగ బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట గ్రామంలోని మజీద్ నందు నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు వెంటరామ్‌నర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండలాల ఎంపిటిసిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, ముస్లిం మత పెద్దలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను రక్షించాలి



నెక్కొండ, జూన్ 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 436, 32లలో గల ప్రభుత్వ భూములను రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 25వ తేది ఆదివారం రోజున ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 436లో 1992లో వేసిన స్థలాలకు పట్టాలు పొందిన పేదలు, ఇతరులు కలిసి గుడిసెలు వేసుకోవడం జరిగింది. దాని పక్కనే గల బొబ్బల యాదవరెడ్డి 26వ తేది సోమవారం రోజున తను ఏర్పాటు చేసుకున్న బినామీ వ్యక్తితో మాపై కేసులు నమోదు చేయించి ఉదయం 11గంటల ప్రాంతంలో పోలీసులు మమ్మల్ని పోలీస్ స్టేషన్లో ఉంచగా 8 పదిమంది ప్రైవేటే వ్యక్తులను గుడిసెల వద్దకు పంపించి వాటిని పీకేసి పెట్రోల్ పోసి తగలబెట్టించారు. పోలీస్టేషన్లో ఉండగా గుడిసెలు తగలబెట్టడంలో ఆంతర్యం ఏమిటి ఇప్పటికి అర్థం కావడం లేదన్నారు. మా గుడిసెలు తగులపెట్టి వ్యక్తులపై వెంటనే పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డులకు చెందిన పేదలు బానోతు విజయ, బన్న కవిత, కేతిరి స్వరూప, గద్దల కవిత, ఆరూరి మనోజ్, కర్ర అరుణ్, ఈదునూరి పద్మ, బాలుజెరిపెల్లి వీరస్వామి, కక్కెర్ల రమేష్, మరో 30మంది పేదలు పాల్గొన్నారు.

## సాయిచంద్‌కు ఆకలికేకల ఫోరం ఆధ్వర్యంలో ఘన నివాళి



నల్లబెల్లి, జూన్ 29, ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాటలతో ఉర్రుతలూగించిన గాయకుడు, కవి తెలంగాణ ఉద్యమ కారుడు, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్‌కు తెలంగాణ ఉద్యమ కారుల ఆకలికేకల ఫోరం నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకొని వారు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు బొట్ల పవన్, కో కన్వీనర్ వేముల రాజు, బత్తిని మల్లయ్య, ఎన్నమల నర్సయ్య, మాలోతు నమ్మునాయక్, కోల లింగయ్య, వట్లూరు సత్యం, నంగునూరు మల్లవారి, సదయ్య, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## పాటల బాటసారి సాయిచందర్ మృతి తీరని లోటు



నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త

పాటే ప్రాణంగా తెలంగాణ ఉద్యమంలో రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా అంటూ ప్రజలందరి హృదయాలను కదిలించిన పాటల లెజెండ్ తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ వేదసాయిచంద్ గుండెపోటుతో మృతిచెందడం తెలంగాణ సమాజానికి తీరని లోటని నర్సంపేట మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, సీనియర్ నాయకులు గుంటి కిషన్‌లు అన్నారు. గురువారం పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద అమరుడు సాయిచంద చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డా. విద్యాసాగర్‌రెడ్డి, అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ప్రసాద్, భద్రన్న, కళాకారులు తాళ్ల సునీల్, యోచన తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి ఘన నివాళి



చెన్నారావుపేట, జూన్ 29, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుడికి మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో గురువారం ఘనంగా నివాళ్లర్పించారు. తెలంగాణ ఉద్యమకారుడు పాటల గొంతుక, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్ ఆకస్మాత్తుగా మృతిచెందడం పట్ల కళాకారులు, ఉద్యమకారులు, యువకులు దిగ్భ్రాంది వ్యక్తం చేశారు. ఈ మేరకు అక్కల్‌చెడ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి, కవిగాయకుడు పడిదెం రాజేందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్యం యాకయ్య, కేశబోయిన సారయ్య, పులుచేరు రాజేందర్, పడిదెం మౌనిక, భూంపెల్లి మౌనిక, పడిదెం లక్ష్మి, పడిదెం సరోజన, ఉస్లిల రజిని, పెండ్యాల పద్మ, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పాఖాల తైబందికి సాగునీరు విడుదల



ఖానాపురం, జూన్ 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోనే ధాన్యాగారంగా పేరుగాంచిన పాఖాల సరస్సు తైబందికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా కట్టు రైతులకు మొదటగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి, నర్సంపేట నియోజకవర్గానికి వరిపంట ప్రణాళికలలో 40 రోజుల వ్యవధి ఎక్కువగా ఉండటం వల్ల అకాల వర్షాలకు వడగండ్ల వానలకు నియోజకవర్గ రైతులు అధికంగా నష్టపోతున్నారని అన్నారు. అందరి రైతుల్లాగానే నియోజకవర్గ రైతులు కూడా ముందస్తు సాగు చేపట్టాలని సాగు ప్రణాళికలో భాగంగానే ఈ రోజు సాగునీటి విడుదలను చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు అందరు కూడా తొందరగా వరి నరిమడి సిద్ధం చేసుకొని ముందస్తుగా నాట్లు వేసుకోవాలని అన్నారు. ఇట్టి విధానాన్ని వ్యవసాయ శాఖ కూడా రైతులకు అవగాహన కార్యక్రమాలు కల్పించిన తీరు అభినందనీయమని అన్నారు. రంగాయ చెరువు మాదన్న చెరువులు కూడా నిండుకుండలా జల కళతో కళ కళలాడుతున్నాయని ఆయకట్టు రైతులు ఎలాంటి అధైర్యపడకుండా ముందస్తు సాగును ప్రారంభించాలని ఎమ్మెల్యే రైతులను కోరారు. ముందస్తు సాగు వల్ల సరైన సమయంలో హార్వెస్టింగ్ జరిగి వేసవి కాలం పంటలను కూడా త్వరగా ప్రారంభించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్యతో పాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## 1001 రకం ధాన్యాన్ని ప్రభుత్వం సీఎంఆర్ రూపంలో తీసుకోవాలి



నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త

1001 వెరైటీ రకం ధాన్యం నుంచి వచ్చిన బియ్యాన్ని ప్రభుత్వం సిఎంఆర్ రూపంలో తీసుకోవాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, నర్సంపేట ప్రజాప్రతినిధులంతా కలిసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో భాగంగా 2022-23 ఖరీఫ్ 1001 రకం ధాన్యం వచ్చినది ఈ ధాన్యం నుండి వచ్చిన బియ్యం ఎఫ్‌సిఐ వారి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం వలన బియ్యం ఎఫ్‌సిఐ వారి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం వలన బియ్యం పాస్ కావడం లేదని తెలిపారు. కాబట్టి ఇప్పటి వరకు మిల్లర్ల వద్ద ఈ క్రాప్‌లో వచ్చిన ధాన్యం 80 శాతం అలాగనే ఉన్నది ఇట్టి బియ్యం సివిల్ సప్లై తీసుకునే విధంగా మన ప్రాంతాల నుంచి ఎమ్మెల్యేకి వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ అధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి విభూతి శివకుమార్, కోశాధికారి కోమాండ్ల భూపాల్‌రావు, జిల్లా కోశాధికారి తంగళ్లపల్లి యుగేందర్, అక్కినపల్లి రాజు, చింతకింది అశోక్, శ్రీరామ్‌ఈశ్వయ్య, బండారి దామోదర్, శ్రీధర్‌రెడ్డి, బోడ శంకర్, ఇరుకుల్ల మాధవ్, చింతకిడి తిరుపతి, బాల్‌లింగం, కుసుమ రవి, గంధం నరేందర్, అనిల్, చకిలం కృష్ణమూర్తి, వేముల రవి, పాండవుల రాంబాబు, మార్త మార్కండేయ, పాల్వాయి ప్రణయ్ పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే సీతక్క





**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
గోవిందరావు పేట మండలంలో గురువారం ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క విస్తృతంగా పర్యటించారు. ముందుగా లక్నవరం ప్రధాన కాలువల మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ .. లక్నవరం ప్రధాన కాలువైన శ్రీరాంపతి, కోట, ప్రాజెక్టు, నర్సింహాలు కాలువలకు గండ్లు పడగా వాటి మరమ్మత్తుల కొరకు కోటి రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మొద్దులగూడెం గ్రామంలోని గౌడ కులస్తుల దైవం కంఠమహేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం గాంధీనగర్ గ్రామంలో మాలోత్ రాహుల్ అనే బాలుడు కొద్ది రోజుల క్రితం ఈతకు వెళ్ళి నీటిలో మునిగి మరణించగా బాలుడి కుటుంబాన్ని సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యకులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యకులు పన్నాల ఎల్లారెడ్డి, మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జెట్టి సోమయ్య, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, సర్పంచ్ భూక్య సుక్య, ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, కాడబోయిన రవి, బర్ల సమ్మిరెడ్డి, తండా రవి, జంపాల చంద్రశేఖర్, జక్కు రణదీప్, మిరియాల యాదగిరి రెడ్డ, సామ సమ్మిరెడ్డి, గాజుల నారాయణ, భూక్యా జీన, బానోత్ లాలు, లావుడియ హరి, గుగులోత్ కిషన్, గుగులోతు జయరామ్, తేజవత్ టాక్య తదితరులు పాల్గొన్నారు.



# పాల కేంద్రం చైర్‌పర్సన్‌గా మాయిని కవిత

**చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త**
చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని నల్లగొండ - రంగారెడ్డి పాల ఉత ్పత్తిదారరుల సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీలో ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు నూతనంగా ఇద్దరు ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ మద్దతుదారులు రత్నం అండాలు దశరథ, గోపగోని కవిత కృష్ణయ్యలు మాత్రమే నామినేషన్లు వేయగా ఆయా డైరెక్టర్ స్తానాలకు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన సంఘం చైర్‌పర్సన్ ఎన్నికల్లో ఆ సంఘం డైరెక్టర్లు మాయిని కవిత ఈశ్వరయ్యను చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాడి రైతులకు ప్రతి ఒక ్కరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆమెను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాతో సత ్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపిటిసి కొయగూర



నర్సింహ, దేవాలయ కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, ఆర్ఎస్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకటరెడ్డి, వార్డు సభ్యులు గోపగోపి నర్సింహ, బుస్సు లింగస్వామి, కోఆప్షన్ సభ్యులు బుస్సు భిక్షపతి, నాయకులు బత్తుల సత్తయ్యగౌడ్, అంతటి సత్తయ్య, బొడిగె రవీంద్, గోపగోని లింగస్వామి, బొడిగే ప్రభాకర్, బొడిగె సాయికుమార్‌గౌడ్, నమ్ముల అనిల్‌గౌడ్, రత్నం నాగరాజు, పంతంగి ప్రణయ్, నమ్ముల క్రాంతి, పైళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం

**చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త**
బక్రీద్ పర్వదినాన్ని చిట్యాల మండలంలోని ముస్లింలు అత్యంత ఘనంగా భక్తిశ్రద ్ధలతో గురువారం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే నూతన వస్త్రాలు ధరించి మసీదు, ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రవక్త మార్గము అనుసరనీయమని, పండుగ విశిష్టతను ఆధ్యాత్మిక ప్రవచనాలతో మత పెద్దలు భోధించారు. గ్రామాల్లోని ముస్లిం సోదరులంతా ఈద్గా, మసీదుల వద్దకు ఒకేసారి చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆలిం గనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా గుండ్రాం పల్లి గ్రామంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మోసీన్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగి బక్కశెట్టి, పంతంగి వెంకటేశంలు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దకాపర్తి గ్రామంలో ఈదా ్గ వద్ద డిసిసి నాయకులు, మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, కామినేని దుర్గాప్రసాద్‌లు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత ముస్లింలకు ఇళ్లకు వెళ్లి మాంసాహార వంటకాలతో విందు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షులు మహ్మద్ జహంగీర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ వాజిద్, గాలిబ్, యూసుఫ్, హన్నూ, ఉస్మాన్, మహ్మద్ ఖలీల్‌గౌస్, జమీల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

## సాయి చందుకు ఘన నివాళులు

**చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారులడు, రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్‌కు నివాళులు అర్పించారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, రూపని రామచంద్రం, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కొసనం అశోక్, జిట్ట భిక్షం, జిట్ట శేఖర్, బుగ్గ రాములు, ఎస్‌కె అక్రమ్, కొండకొంది వెంకటరెడ్డి, పాల భిక్షం, సల్ల రాజు, అల్లే శ్రీహరి, నూనె శ్రీకాంత్, గాలి ఆంజనేయులు, బెల్లం ప్రవీణ్, ఎల్లంల వీర య్య, కడారి దేవేందర్, మైనంపాటి భాస్కర్‌రెడ్డి, మైల పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

**చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త**



తెలంగాణ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ 69వ జన్మదిన వేడుకలను చిట్యాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేపూరి మధుసూదన్ ఆధ్వర్య ంలో కనకదుర్గ సెంటర్‌లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల రాంబాబు, ఇటుకల రాకేష్, మీసాల అశోక్, ఆదిమల్ల నవీన్, సాగర్ల వెంకటేష్, కన్నబోయిన శ్రీను, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదని తెలిసి అండగా నిలిచి

**చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త**
తోటి మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకుని బాల్య స్నేహితులు అండగా నిలిచారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన బెలిజ అరుణ్‌కుమార్ సతీమణి బెలిజ మమత ఇటీవల మృతి చెందారు. మి త్రుడు అరుణ్ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి చదివిన తన తోటి మిత్రులు అందరూ కలిసి సేకరించిన రూ. 50 వేలు నగదును ఆయన కుమార్తె పేరిట పోస్టు తపాలా శాఖలో ఫిక్స్‌డ్ చేశారు. ఈ డిపాజిట్ పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం పాకాల లింగస్వామి, ఉయ్యాల లింగస్వామి, గంగాపురం రాము, రాచమళ్ల శ్రీనివాస్, కొయ్యాడి సత్యనారాయణ, సాగర్ల వెంకన్న, బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# గీత వృత్తిని ప్రమాద రహిత వృత్తిగా చేయడమే లక్ష్యం

## - గీత పారిశ్రామిక సహకార సంస్థ చైర్మన్ పల్లెరవికుమార్‌గౌడ్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గీత వృత్తిని ప్రమాద రహిత వృత్తిగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని గీత పారిశ్రామిక సహకార సంస్థ చైర్మన్ పల్లెరవికుమార్‌గౌడ్ అన్నారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథులుగా విశిష్ట అతిథులుగా పల్లెరవికుమార్‌గౌడ్ ముఖ్య అతిథులుగా మేకపోతుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండులక్షల 60మంది గీత కార్మికులు గీతవృత్తిని కొనసాగిస్తున్నారని, దాదాపు 5లక్షల మంది గీత వృత్తిపై ఆధారంగా చేసుకుని బతుకుతున్నారని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా వృత్తిపట్ల కుట్రపూరితంగా వ్యవహరించారని, వృత్తిలో ఆధునీకరణ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. వృత్తిలో వైఫల్యాలు అరికట్టి చావులను ఆపడమే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. వృత్తి నిర్లక్ష్యం చేయకుండా తాటి, ఈత వాహనాలను కాపాడుకుందాం అని వాటి పెంపుకు చేద్దామని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం రాష్ట్రంలో 600మందికి పైగా ప్రమాదానికి గురవుతున్నారని, కాళ్లు, చేతులు విరగడం జరుగుతుందని, 150మందికిపైగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత ప్రమాదాలు ఏవృత్తిలో లేవన్నారు. నీరా తాటి ఈత ఉత్పత్తులు పరిశ్రమ నెలకొల్పాలని యువతీ యువకులకు ఆర్థికసహకారం అందించాలని సభునయలందరికి ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, కోటి వరాల పథకంలో 439సొసైటీలకు ఇచ్చిన భూములు అన్ని అన్యాక్రాంతం కాకుండా చూసి వాటిలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, 560జీవో అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బాధితులకు కార్పోరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను రవికుమార్ అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శులు చౌగాని సీతారాములు, ఎస్.రమేష్, బూడిద గోపి, అరుణ్, అంజయ్య, ఉపాధ్యక్షులు గోవిందు, వెంకటనర్సయ్య, గౌని వెంకన్న, వెంకటమల్లయ్య, బలగాని జయరాములు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



# సాయిచందుకు నివాళులర్పించిన ఉషాదయాకర్‌రావు

*పాలకుర్తి, జూన్ 29 ప్రభాతవార్త :*



ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు సాయిచందు మృతిచెందడంతో గురువారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, సొసైటీ చైర్మన్ బి.అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ధార శంకరయ్య, పి.సారంగపాణి, జి.శ్రీనివాస్, నాగయ్య, మహేందర్ పాల్గొన్నారు.

# బచ్చన్నపేట ఎస్ఐగా బండి శ్రవణ్‌కుమార్



*బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట నూతన ఎస్ఐగా బండి శ్రవణ్‌కుమార్‌గౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు స్టేషన్‌ఘన్‌పూర్ అదనపు ఎస్ఐగా 20నెలలు పనిచేసిన శ్రవణ్ గురువారం బదిలీపై బచ్చన్నపేట ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

# కొమ్మూరి ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు

*బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త :*

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు నల్లగోని బాలకిషన్ గౌడ్ అన్నారు. గురువారం అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు ముత్తిరెడ్డి కుటుంబ విషయంలో రాజకీయం చేస్తున్నారని అన్నారు. అసలు ముత్తిరెడ్డిని అతని కూతురే అసహ్యించుకుంటు తన పేరుమీద ఉన్న స్థలంను సంతకు అప్పచెప్పిందని అన్నారు. తుల్జాభవాని చిన్నపిల్లకాదని గుర్తుచేశారు. అసలు ఉద్యమ ద్రోహి ఎవరోరాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. ఆనాటి ఉద్యమకారులను ఆనవాలు లేకుండా చేసి టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి ఉద్యమ ద్రోహులను పక్కనపెట్టుకున్న కేసీఆర్‌కు గుణపాఠం తప్పదన్నారు. కబ్జాలు చేసుకునే ముత్తిరెడ్డికి స్థలాలు కొని పాఠశాలలకు, హాస్టళ్లకు విరాళంగా ఇచ్చిన కొమ్మూరి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మసూద్, బుచ్చిరాజు, అమృతరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, కర్ణాకర్, సిద్దులు పాల్గొన్నారు.



# గుర్రం దేవాను సన్మానించిన అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు

*జనగామ, జూన్ 29 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సమావేశాన్ని అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ స్వగృహంలో గురువారం నిర్వహించారు. ఈసమావేశంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో భాగంగా బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టెస్టులో రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు సాధించిన గుర్రం దేవాను అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి పెద్ది వసంత మెమోరియల్ ట్రస్టు తరుపున ఫీజులకు గాను రూ.5వేలు పెద్ది వెంకటనారాయణగౌడ్ అందచేశారు. అలాగే ముందు ముందు చదువులకు సహాయ సహకారాలు అందచేస్తామని తెలిపారు. సమావేశంలో జూలై మాసంలో జరిగే తెలంగాణ క్రీడా ప్రాథశాలల ఎంపికల కొరకు జనగామ మినీస్టేడియంలో గురువారంనుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు, నాలుగు, ఐదవ తరగతి చదివే విద్యార్థులు అందరు ఈ శిక్షణను ఉపయోగించుకోవాల్సిందిగా అథ్లెటిక్స్ అసోసియేషనన జనగామ జిల్లా అధ్యక్షులు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్‌ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మనోజ్‌కుమార్, కోశాధికారి ఆవుల అశోక్, ప్రతినిధులు కిష్టయ్య, అజ్మీర కిషన్, కిరణ్, నాగరాజు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా తొలి ఏకాదశి పండుగ

*చిల్పూర్, జూన్ 29 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం పరిధిలో వెంకన్న సన్నిధిలో మొదటి పండుగ ఏకాదశి సందర్భంగా గురువారం అర్చకులు ఉదయం స్వామివారికి అభిషేకం నూతన వస్త్రాలంకరణ పుష్పాలంకరణ, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చి కన్నుల పండువగా తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్ల పల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, మూల నాగరాజు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

- ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీవిష్ణు దుర్గాదేవికి అభిషేకాలు..:

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో అందరికి కులదైవం అయినటువంటి శ్రీవిష్ణు దుర్గాదేవి అమ్మవారికి గురువారం ఆలయ పూజారి బంగిమటం స్వర్తిక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిషేకం, మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి, ఉపసర్పంచ్ గోగిడి అనురాధ, నాగలక్ష్మి, జయశ్రీ, సంధ్య, అఖిల, సంగత, రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.



# కురుమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సమర్పణ

*జనగామ టౌన్, జూన్ 29 ప్రభాతవార్త :*



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప కామరాతి, అక్క మహంకాళి దేవుళ్లకు భక్తిశ్రద్దలతో జనగామ పట్టణ కురుమసంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు బాల్దే మల్లేశం పట్టు వస్త్రాలు సమర్పించగా గౌరవ అధ్యక్షులు మోటె దేవేందర్ మొదటి బోనాన్ని సమర్పించారు. అనంతరం పట్టణంలోని అన్ని ప్రాంతాల కురుమలు ఒగ్గు కళాకారుల నృత్యాలతో, డోలువాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా బోనాలతో బొడ్రాయి దగ్గర నుంచి నెహ్రూపార్కు మీదుగా సమూహంగా బీరప్ప దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివార్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్, జిల్లా అధ్యక్షులు కంచరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి కేమిడి ఉపేందర్, కోప గౌరవ అధ్యక్షులు బాల్య సోమయ్య, అధ్యక్షులు కర్రె కృష్ణ, కోప కార్యదర్శి మంత్రి శ్రీశైలం, కోశాధికారి ఎండ్రు వైకుంఠం, పెద్దకురుమలు మోటె లింగయ్య, మోటె శ్రీను, కౌన్సిలర్లు పెర్నె స్వరూప, ఆంజనేయులు, కర్రె శ్రీనివాస్, జూకంటి లక్ష్మీ శ్రీశైలం, బాల్దెకమ లమ్మ, మంత్రి సుమలత శ్రీశైలం, జిల్లా నాయకులు జయ మల్లేశం, ఆలేటి సిద్దిరాములు, పిక్క బీరప్ప, దయ్యాల శ్రీను, దేవర ఉపేందర్, బాల్దె సత్తయ్య, జూకంటి మధు, కడకంచి మధుసూదనన, కడకంచి మల్లేశం, జెట్టా యాదగిరి మంగ సిద్దులు, మంగ శ్రీశైలం, బాల్దె యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పోడు పట్టాలు

**-పోడు రైతులు ఎవరూ దిగులు చెందొద్దు -యేజెన్సీ ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది -విడతల వారీగా పట్టాల పంపిణీ -ములుగు జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** ములుగు జిల్లాలోని అర్హులైన ప్రతి పోడు రైతుకు పట్టాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ములుగు జెడ్పి చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి అన్నారు. గురువారం ఆమె కన్నాయిగూడెం మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పార్టీ శ్రేణులను, ప్రజలను కలుస్తూ మండలంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ మండలాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రేపటి నుండి మొదలు కాబోయే పోడు భూముల పట్టాల పంపినీ కార్యక్రమంలో పట్టాలు అందని రైతులు ఎవరు దిగులు చెంద రాదని, విడుదల వారీగా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందరికీ పట్టాల పంపిణీ చేస్తుందని, పట్టాల పంఇణీ విషయంలో ఏవైనా అవకతవకలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. ఆమె వెంట జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బల సమ్మయ్య, చిన్ని కృష్ణ, పూజారి సత్యనారాయణ, నామ తిరుపతి, దేవర సుధాకర్, మాఊరి వెంకటయ్య తదితరలు పాల్గొన్నారు.




## బోనమెత్తిన జడ్పీ చైర్మన్



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని అబాపూర్ గ్రామంలో ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి బీరన్న దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని మహిళలతో కలిసి బోనం ఎత్తుకొని వచ్చి బీరన్న దేవాలయంలో సమర్పించారు.

## హన్మకొండ నుండి ములుగుకు

**గ్రూపు-4 పరీక్షల సందర్భంగా ప్రత్యేక బస్సులు**

**ఏటూరునాగారం నుండి ములుగుకు**

**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :**

టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో జూలై 1వ తేదీన నిర్వహించే గ్రూపు-4 పరీక్షల సందర్భంగా అభ్యర్థుల సౌకర్యం కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు వరంగల్-2 డిపో మేనేజర్ జి. సురేష్ గురువారం తెలిపారు. పోటీ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు 1వ తేదీన ఉదయాన హన్మకొండ నుండి ములుగుకు వరకు అలాగే ఏటూరునాగారం నుండి ములుగు కు ఆర్టీసీ బస్సులు ప్రతి పావు గంటకు ఒకటి నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని పోటీ పరీక్ష రాసే అభ్యర్థులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# మావోయిస్టు సానుభూతి పరుల అరెస్ట్



ఫొటో............1)మావోయిస్టుల అరెస్ట్.

మంగపేట జూన్29, ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు వ్యాప్తి చేయాలని, అదే విధంగా వారి ప్రభావాన్ని చూపాలని దాని కోసం పోలీస్ పార్టీలను, సాయుధ బలగాలను లక్ష్యంగా చేసుకుని వారిని చంపాలని కుట్ర పన్ని అగ్రనాయకుల పథకం అనుసరించి ధళ సభ్యులుగా ఉన్న వారిని కాకుండా పోలీస్ వారికి తెలియని మిలీషియా సభ్యులుగా ఉన్న మడవి భీమా, కల్మజోగా, కల్మమాసాలకు ఎంపిక చేసి పేలుడు సామాగ్రి అయిన కార్‌డెక్స్ వైర్, డిటోనేటర్‌లు, ఎల్రక్టిక్ వైర్, బ్యాటరీలు, ప్రెషర్ కుక్కర్‌లను ఇచ్చిన వాటిని పోలీసు వారి కదలికలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అమర్చి విధ్వంసం చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ఈముగ్గురికి ఈప్రాంతం కొత్త అవ్వడం వల్ల ఏటూర్‌నాగారం-మహాదేవ్ ప్రాంతంపై అవగాహన ఉన్న ప్రభుత్వ నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ సానుభూతి పరులైన మడప సతీష్, ఎట్టి చలపతి వీరు ముగ్గురుకి సహకరించాలని పార్టీ ఆదేశాలు ఇవ్వగా వీరు 5గురు కలిసి పేలుడుకి సంబందించిన సామగ్రిని తీసుకుని ద్విచక్ర వాహనాలపై బుధవారం ఉదయం మంగపేట ప్రాంతంలో అమర్చడానికి రెక్కీ నిర్వహిస్తుండగా కోమటిపల్లి క్రాస్ రోడ్డుకు చేరుకునే సరికి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను చూసి వారు పారిపోతుండగా వారిని అనుమానించి వెంబడించి వారిని పట్టుకుని మంగపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద నుండి స్వాధీనం చేసున్న వస్తువులు 20మీటర్ల కార్డెక్స్ వైర్, 1 ప్రెషర్ కుక్కర్, 10 మీటర్ల ఎల్రక్టికల్ వైర్, 2డిటోనేటర్లు, 2బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన 5గురిపై మంగపేట పోలీస్ స్టేషన్‌లో సీఆర్77. 2003, యూ.ఎస్120(బి), 143, 147, 6.డబ్యూ 149ఐపీసీ సెక్షన్ 8(1), (11)ఆఫ్ టీఎస్‌పీఎస్ యాక్ట్ సెక్షన్ 4,5, ఆఫ్ ఇఎస్ యాక్ట్ కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి కోర్టు ఎదుట హాజరు పరుచుటకు పంపించినట్లు సిఐ రాజు తెలిపారు. ములుగు జిల్లా పోలీస్ నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి సహకరించ వద్దని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ వద్దని గ్రామస్తులను, మండల ప్రజలను కోరారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుని ఏజన్సీ ప్రాంతాల్లోని యువతను మావోయిస్టులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం బలవంతంగా నేరాలు చేయడానికి ఉపయోగించు కుంటున్నారని ఈఅమాయక గిరిజన యువకులు నేర కార్యకలాపాలకు పాల్పడుతూ వారి భవిష్యత్‌ను ప్రమాదంలో పడేస్తున్నారని వారి చర్యలు ఎజెండా వారి మద్దతు ఇస్తున్నారని చెప్పుకునే గిరిజన సంఘాల శ్రేయస్సు, పురోగతి పట్ల పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తుంది ఈఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు ఏటూర్‌నాగారం సిఐ ఎం.రాజు, మంగపేట ఎస్ఐ తాహేర్‌బాబా, జి.రవికుమార్, సిబ్బంది, స్పెషల్ పార్టీ, సిఆర్‌పీఎఫ్ బిఎన్ బి కంపెనీ వారు వేగంగా స్పందించి విజయవంతం చేసినందుకు వారి కృషిని అభినందించారు. ఈప్రాంతం యొక్క భద్రతను నిర్ధారి ంచడంతో వారి అంకితభావాన్ని ప్రశంశించారు.

## ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి**



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కార్యాలయం కమలాపురంలో మండల కార్యదర్శి వి.సిద్దు అధ్యక్షతన సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేకపోవడం అనేక సమస్యలతోనే విద్యారంగం ప్రారంభం అయిన పరిస్థితి నెలకొంది అని, ప్రభుత్వ అధికారులు పాఠశాలలో సందర్శించకపోవడం వాటి సమస్యలు ఎక్కడికక్కడే కనపడుతున్న పరిస్థితి నెలకొంది అని వారు అన్నారు. మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో కేజీబీవీలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సరిపడా అధ్యాపకులు లేక చదువుకు నోచుకోలేనీ పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని, దానితోపాటు ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం ద్వారా ఇష్టానుసారంగా విద్యార్థులు దగ్గరన్నుండి దోచుకున్న పరిస్థితి నెలకొందని అన్నారు. అదే విధంగా మండలంలోని కొంత మంది ఉపాధ్యాయులు వేతనం ఒక దగ్గర ఉద్యోగాలు ఒక దగ్గర చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, అధికారులకు తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. వెంటనే సమస్యలు పరిష్కరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఇస్లావత్ హేమంత్, మండల నాయకులు జాడి చిక్కు, దుర్గం రాకేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో బక్రీద్ పర్వదినం

**వెంకటాపూర్, జూన్ 29, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో బక్రీద్ పర్వదినం వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు మజీదు, ఖబ్రస్తాన్ వద్దకు వచ్చి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌మిస్సా రాష్ట్ర నాయకులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ముస్లిం సోదరులు సాదిక్, అల్లిమియా, అక్బర్, వాజిద్, నాజర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో సబ్ రిజిస్ట్రార్ తగదు

**- సెల్లార్ లేదా మూడవ అంతస్తులో పరిశీలించాలి - హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట వేణు అభ్యంతరం**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖని నడిబొడ్డులో ప్రధాన మార్కెట్‌గా చిరు వ్యాపారులతో వర్ధిల్లిన ప్రదేశాన్ని కేంద్ర ప్రభుత్వ పట్టణీకరణ నిధులు మంజూరు అయ్యాయనే నెపంతో 18 సంవత్సరాల క్రితం నిర్దాక్షిణ్యంగా ఖాళీ చేయించి, ఐడిఎస్ ఎంటి (ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియమ్ టౌన్స్) కాంప్లెక్స్ పేరుతో సెల్లార్, రెండస్తులతో 78 షాపులను నిర్మించారు. వ్యాపారాలను చేసుకునేందుకు దుకాణాదారుల నుంచి అనేక మార్లు బల్దియా వారు బహిరంగ వేలం, ప్రకటన చేసినా కూడా గత పది సంవత్సరాలుగా ఏ వ్యాపారీ ఆసక్తి చూపకపోవడంతో నిరుపయోగంగా పడి ఉన్నదని, వ్యాపారస్తులు డిమాండ్ల అయిన సరైన పార్కింగ్ లేకపోవడం, అగ్ని ప్రమాదం జరిగితే ఫైరింజన్ తిరిగే వెసులు బాటు లేదనే నెపంతో వ్యాపారస్తులు, దుఖానాలు తీసుకుసేందుకు ఆసక్తి చూపలేదు. ఈ సమస్యలను పరిష్కరించి, షాపింగ్ కాంప్లెక్స్‌ను ఉపయోగంలోకి తీసుకురావాల్సింది పోయి, ప్రభుత్వ కార్యాలయాలైన సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కోసం కేటాయించాలనుకోవడం సరైంది కాదని హెచ్ఎంఎస్ కార్మిక నాయకులు తోట వేణు ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయ్యాలటి అనుకుంటే గోదావరిఖనిలో ఖాళీ అయిన పలు సింగరేణికి చెందిన కట్టడాలు చాలా ఉన్నాయని ఆయన సూచించారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాదారులతో నింపి వృద్ధిలోకి తేవాల్సిందిపోయి, ఇలా కార్యాలయాల ఏర్పాటు పేరుతో ఇంత పెద్ద వాణిజ్య సముదాయాన్ని నిర్వీర్యం చేయడం తగదని అన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో 78 షాపులకు గాను 31 షాపులలో షెడ్యూల్ కులాల వారికి 12 షాపులు, షెడ్యూల్డ్ తెగల వారికి 5 షాపులు, వికలాంగులకు 2 షాపులు, మంగలి మరియు రజక సొసైటీ వారికి 4 షాపులు, చివరగా డ్వాక్రా గ్రూప్ మహిళలకు 8 షాపులు మొత్తంగా 31 షాపుల రిజర్వేషన్ నష్టపోయి బడుగు, బలహీన వర్గాలకు తీరని నష్టంమ వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఒక వేళ అంతలా షాపింగ్ కాంప్లెక్స్ వినియోగంలోకి తేవాలనుకుంటే మూడవ అంతస్తు నిర్మాణం పూర్తి చేసి లిఫ్ట్ ఏర్పాటు చేసి అక్కడ ఏర్పాటు చేయాలని, లేదా పార్కింగ్ సెల్లార్‌లో ఒక వైపు స్థలం కూడా కార్యాలయానికి అనువుగా ఉంటుందని తెలిపారు. కొత్త మున్సిపల్ ఆఫీస్ నందు కూడా కొన్ని గదులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్వహణకు అనువుగా ఉన్నాయని, వాటిని కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దృష్టి కోణంలో ఆలోచించకుండా ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్మించిన గదులలో ఏ ఒక్క గదిని కూడా డిస్టబ్ చేయకుండా ప్రత్యామ్నాయాల వైపు దృష్టి సారించాలని తోట వేణు కోరారు. ఇంకా రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అనుమతి లభించకుండానే షాపింగ్ కాంప్లెక్‌లోనే రిజిస్టార్ కార్యాలయం మంజూరు అని ఏర్పాటు చేస్తున్నామని వార్తలు రావడం దురదృష్టకరమని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభ్యర్థన మేరకు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మోమో నెంబర్ 135 79/11/2023 తేదీ 30.05.2023 లేఖలో తెలంగాణ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఈ కార్యాలయం ఏర్పాటు అంశాన్ని ఎగ్జామిన్ చేసి తదుపరి చర్యలకు ఉపక్రమించాలని మాత్రమే పేర్కొన్నారని, ఇంకా అనుమతులు మంజూరు కాలేదని తోట వేణు పేర్కొన్నారు. ఒక వేళ అనాలోచితంగా ఏకపక్షంగా కార్యాలయం ఏర్పాటుకు ముందుకు పోతే, అన్ని రకాల పేద ప్రజల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట వేణు తెలిపారు.

# శాత్రాజుపల్లి గ్రామాన్ని టేకుమట్ల మండలంలో కలపవద్దు

**- జీవో ఆర్‌టి నెంబర్ 193 గెజిట్‌ను వెంటనే రద్దు చేయాలి**

**- ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల డిమాండ్**



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం పారుపల్లి పంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో కలపవద్దని ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో చేర్చుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆర్‌టి నెంబర్ 193 గెజిట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. శాత్రాజుపల్లి గ్రామం భౌగోళిక స్థితిగతులను బట్టి గ్రామస్తులకు సంబంధించిన వ్యవసాయ భూములు, బ్యాంక్ అకౌంట్స్, పెన్షన్స్ ముత్తారం మండల పరిధిలోని ఉన్నాయని, వారికి నది మాత్రమే అడ్డుగా ఉందే తప్పా, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఈ నదిపై వంతెన నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండివని, ఇప్పుడు నిర్మిస్తున్న ఓడేడు వంతెన వళ్ల కూడా శాత్రాజుపల్లి గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. శాత్రాజుపల్లి గ్రామంలో పారుపల్లి, వెంకటేశ్వర్లపల్లి, ఓడేడు, ముత్తారం తదితర గ్రామాలకు సంబంధించిన రైతుల పొలాలు ఉండటం వల్ల ఈ గ్రామంలోనే సాగు చేసుకుంటూ నిరంతరం ముత్తారం మండలానికి వెళ్తు జీవనం కొనసాగిస్తున్నారని, ముత్తారం మండలంతో పోలీస్తే టేకుమట్ల మండలం ఈ గ్రామానికి చాలా దూరంగా ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో కలపడానికి అభిప్రాయం తెలపడం కోసం ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్‌కు డిసెంబర్ 30, 2021లో తమ ప్రతిపాదనలను పంపడం జరిగిందని, ఇందులో స్పష్టంగా శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలో ఉంచాలని గ్రామంలోని ప్రజాప్రతినిధుల, రైతుల, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో చేర్చ్భుతూ ఇచ్చిన గెజిట్‌ను వెంటనే రద్దు చేయాలని, శాత్రాజుపలట్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే కొనసాగించేలా జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని పలువురు వక్తలు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ఓ మజీద్‌లో జరిగిన వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ముస్లింసోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, బిఆర్ఎస్ నాయకులు వ్వు రాజ్‌కుమార్, లైశెట్టి బిక్షపతి తదితరులున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోనిమరో మజీద్‌లో జరిగిన వేడుకల్లో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కూడా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగం, సహనం, బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూషనవేణ సురేష్ గౌడ్ తదితరులున్నారు.

## జులై 1న బిసి విద్యార్థి సంఘాల రాష్ట్ర వ్యాప్త కలెక్టరేట్ల ముట్టడి



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణలోని లక్షల మంది బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపకార వేతనాలు పెంచాలనే డిమాండ్లతో జూలై 1వ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ పిలుపు మేరకు జులై 1 శనివారం రోజున విద్యార్థులతో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని,ముందుగా విద్యార్థులచే తరగతుల బహిష్కరణ నిర్వహించి తదుపరి కలెక్టరేట్ ముట్టడించేందుకు పిలుపునిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు.తెలంగాణలోని అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్వో కార్యాలయాలు,డివిజన్ కేంద్రాల్లో ఆర్డీవో కార్యాలయాలు ముట్టడించేందుకు విద్యార్థులు సన్నధం అవ్వాలని ఆయన కోరారు.బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు,ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలలో జాప్యం చేస్తూ ఇటు ప్రభుత్వం అటు కళాశాల యాజమాన్యం విద్యార్థులను మానసిక ఒత్తిడి గురిచేస్తూ వారి జీవితాలతో ఆటలాడుతూ కాలయాపన చేస్తుందని వెంటనే బకాయి ఉన్న 5 వేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,గోవర్ధన్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దులను వధించిన వారిపై కేసు నమోదు

**ధర్మపురి,ప్రభాతవార్త :**

అధికారుల అనుమతి లేకుండా ధర్మపురి క్షేత్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా ఎద్దులను వధించిన వారిపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ తెలిపారు.ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ధర్మపురిలో రెండుచోట్ల నాలుగు ఎడ్లను మజర్,శేఖర్ అనే వ్యక్తులు అనుమతి లేకుండా యూసుఫ్,ఇస్మాయిల్‌లకు చెందిన స్థలాల్లో వధించడంతో నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ధర్మపురి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ ఫిర్యాదు చేయడంతో పశువైద్యాధికారులతో పంచనామా చేయించి,అవి ఎద్దులుగా నిర్ధారించిన తర్వాత వాటిని ఖననం చేయించడం జరిగిందని పేర్కొన్నారు.ఇట్టి సంఘటనపై నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.కొందరు వ్యక్తులు ఇట్టి సంఘటన గురించి వదంతులు ప్రచారం చేస్తున్నారని,ఆవులను చంపినట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని,అలా ప్రచారం చేసిన వారిపై సైతం చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కాగా ఇట్టి సంఘటన పట్ట హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మపురి బంద్‌కు పిలుపు ఇచ్చారు.



# తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



*జనగామ కల్చరల్, జూన్ 29 ప్రభాతవార్త*

తొలి ఏకాదశి సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి శ్రీనగరేశ్వర శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వాసవిమాతకు శాఖంబరి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ పూజారి ప్రసాద్‌శర్మ ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవాసవి కన్యకాపరమేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో విష్ణుపారాయణం నిర్వహించారు. దేశంలో వర్షాలు భాగా కురువాలని పంటలు బాగా పండాలని లోక కళ్యాణార్థమై ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ చైర్మన్ పజ్జూరి గోపయ్య, వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త అన్నారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్, కార్యక్రమం ప్రతినిధి తడకమల్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బుద్ధరమేష్, కోశాధికారి రామిని రాజేశ్వర్, కమిటీ సభ్యులు పజ్జూరి జయహరి, యామసాని శ్రీనివాస్, రామిని శివుడు, గొడిశాల శివరామకృష్ణయ్య, కొత్తపల్లి దన్‌సాగర్, కాసం సురేష్, మారం ఉపేందర్, అరుగుల శ్రీనివాస్, నంగునూరి లక్ష్మీనారాయన బచ్చుపవన్ పాల్గొన్నారు.

**– ఉమామహేశ్వర దేవాలయంలో..:**

జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర దేవాలయంలో ఆషాడమాసం, తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు రాజేష్‌కుమార్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మొదట గణేష్‌పూజతో ప్రారంభమైన ఈ పూజా కార్యక్రమం పార్వతీ పరమేశ్వరులు, సీతారాములకు దీపం, ధూపం, నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆషాడం సందర్భంగా దుర్గామాత అమ్మవారిని కూరగాయాలతో ప్రత్యేకంగా అలంకరణ చేసి పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు హైమా, రేణుక, జ్యోతి, రాణి, ధన, పార్వతి, మహిళలు పాల్గొన్నారు.

## ఈటల సమక్షంలో బీజేపీలో చేరనున్న వివిధ పార్టీల నాయకులు

*బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త :*



ఈటెల రాజేందర్ సమక్షంలో బచ్చన్నపేట మండలం నుంచి 500మంది బీజేపీలో చేరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధాని అయ్యి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా బీజేపీ ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. బీజేపీ ఈ తొమ్మిదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడుజనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో నవసంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా వస్తున్నాడన్నారు. ఈటెల రాజేందర్ సమక్షంలో బచ్చన్నపేట నుంచి పీఏసీఎస్ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు సుమారు 500మంది అనుచరగణంతో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, మండలపార్టీ అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి, శ్రీనివాస్, దొంతుల చంద్రమౌళి, బల్లశ్రీనివాస్, బేజాడి సిద్దులుబంగారు మహేష్, గద్దరాజు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఇందిర

*స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 29 ప్రభాతవార్త :*

బక్రీద్ ఈద్ ఉల్ ఆదా కార్యక్రమాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు జానీ తండ్రి యాకూబ్‌పాషా ఆహ్వానం మేరకు వారి ఇంటివద్ద తేనేటి విందు కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర హాజరయ్యారు. ఈసందర్భంగా పాషా కుటుంబ సభ్యులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లానాయకులు, మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అధ్యక్షులు, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇద్దరు మాజీ మంత్రులు ఉన్నా అభివృద్ధిలో శూన్యం

*రఘునాథపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :*



నియోజకవర్గం నుంచి ఇద్దరు మాజీ ఉపముఖ్యమంత్రి పదవులు చేపట్టినప్పటికీ అభివృద్ధిని విస్మరించారని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.బొల్లపల్లి కృష్ణ అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంత్రి పదవులు చేపట్టినప్పటికీ అభివృద్ధిని విస్మరించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. మండలంలోని మోడల్‌స్కూల్ విద్యార్థుల సమస్యలుపరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. ప్రభుత్వ పీహెచ్‌సీలు ప్రసూతిలు చేయాలేని దుస్థితిలో ఉన్నాయని పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాసమస్యలు పరిష్కరించడంలో అటు కేంద్రంలోని బీజేపీ, ఇటు రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో కంసాని నర్సింహారెడ్డి, కన్నారపు వెంకటస్వామి, కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మహాత్మా హెల్పింగ్‌హ్యాండ్స్ చేయూత

*పాలకుర్తి, జూన్ 29 ప్రభాతవార్త :*



మండలకేంద్రానికి చెందిన మామిండ్ల మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు గురువారం మృతి చెందడంతో మహాత్మా హెల్పింగ్ హ్యాండన్స వ్యవస్థాపకులు గంట రవీందర్ మృతుడి కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోతుగంటి నర్సయ్య, మల్లయ్య, దీపక్, సోమేశ్వర్ సందీప్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి వార్త**

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, జూన్ 29 ప్రభాతవార్త :*



బక్రీద్ సందర్భంగా లింగాలఘణపురం మండల ముస్లిం సోదరులకు స్థానిక జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి గురువారం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారిని కలిసి శుభాకంక్షలు తెలియచేసినట్లు తెలిపారు.

## బండనాగార దుర్గామాత ఉత్సవ కమిటీ

*బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త :*



బండనాగారం గ్రామంలో దుర్గామాత ఆలయ నిర్మాణానికి అన్నికులాల కుల పెద్దమనుషుల ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా చైర్మన్ శివరాత్రి కవిత రాజనర్సయ్య, కోశాధికారిగా సవాదు మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొప్పురపు శ్రీనివాస్‌రెడ్డి, చల్ల సురేందర్‌రెడ్డి, జంగిలి స్వామి, గౌరారం కనకయ్య, బత్తిని రాజలింగం, రాపెల్లి జనార్ధన్, ఎర్రోజు శ్రీనివాస్, ఆరేళ్ల భాస్కర్, మానే పెల్లి బాలరాజు, మానేపెల్లి రాజును ఎన్నుకున్నారు.

## జాతీయ ఐక్యవేదిక సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా అమర్

*జనగామ, జూన్ 29 ప్రభాతవార్త :*



జాతీయ ఐక్యవేదిక సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా పట్టణానికి చెందిన యువకుడు చింతకింది అమర్‌నాథ్‌ని నియమిస్తూ గురువారం జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్, రాజా ప్రకటించారు. ఈసందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తుసంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్

*పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:*



త్యాగాలకు ప్రతీకగా ముస్లీం సోదరులు జరుపుకునే బక్రీద్ పండుగ అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. పాల్వంచలో ముస్లీం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగనిరతితో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవత్వాన్ని వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగ ప్రధాన పరమార్థం అని అన్నారు. నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, కట్టా సోమయ్య, గుండా శ్రీనివాసరావు, ఎస్కే షఫీ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సింగరేణి అధికారుల బదిలీ

*భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త*

సింగరేణిలో పర్సనల్ విభాగంకు చెందిన ముగ్గురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు జీఎం పర్సనల్‌గా కొనసాగిన కుమార్‌రెడ్డి స్థానంలో సెక్యూరిటి ఆఫీసర్‌గా పనిచేస్తున్న బి హన్మంతరావును, ఆయన స్థానంలో ఏజీఎం పర్సనల్ బిఆర్ దీక్షితులును, ఐఆర్ వింగ్‌లో పనిచేస్తున్న కవితనాయుడును చీప్ ఈఈ అండ్ సిఎస్ఆర్ విభాగంకు బదిలీ చేశారు.

## సింగరేణి సెక్రటేరియల్ స్టాఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

*భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త*




సింగరేణి భూపాలపల్లి ఏరియా సెక్రటే రియల్ స్టాఫ్ నూతన కార్య వర్గం ఏకగ్రీ వంగా ఎన్నికైంది. సింగరేణి కమ్యూనిటి హాల్‌లో సొప్పరి రాంచందర్ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంకు భూపాలపల్లి ఏరియాకు చెందిన సెక్రటేరియల్ స్టాఫ్ అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా అద్యక్షులుగా ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న చిప్పకుర్తి రమేష్ అద్యక్షులుగా, కేటికే 5వ గనిలో పనిచేస్తున్న బోగ రమేష్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అదే విధంగా గౌరవ అద్యక్షులుగా కొరిమి రాజ్‌కుమార్, వైస్ ప్రసిడెంట్‌లుగా మూతడి సునిత, కూనురు సురేష్, జాయింట్ సెక్రటరిగా సిహెచ్ సురేందర్, ఈందారపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరిలుగా నామని రాణాప్రతాప్, పద్మావతి, కల్లేపల్లి కృష్ణస్వామి, వలుస రతన్‌కుమార్, కోశాధికారిగా ఆకుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అదే విధంగా గనుల వారిగా ఇంచార్జీలను ఎన్నుకున్నారు. కేటికే 1 నడిపల్లి ప్రకాష్, కేటికే 5 ఆర్‌వి కృష్ణారెడ్డి, కేటికే 6 బోనాల వేణుగోపాలచారి, కేటికే 8 రాజేంద్రప్రసాద్, కేటికే ఓసీపీ 2 జంగిలి శివ కుమార్‌యాదవ్, కేటికే ఓసీపీ 3 దాసరి రాజేందర్, జీఎం ఆఫీస్ దగ్గుల నర్సయ్య, ఏరియా వర్క్‌షాపు ఎండి ఫర్హా, ఆసుపత్రి ఐత సౌజన్యలను ఎన్నుకున్నారు.

## నేడు సింగరేణి కార్మికుల సమస్యలపై నిరాహారదీక్ష

*భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు వైఎస్సార్‌టీపీ జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ వెల్లడించారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కంపనీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆద్వర్యంలో దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. పాలక ప్రభుత్వాలు గని కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మెడికల్ అన్‌ఫిట్ దందాపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ప్రాంతంలో సింగరేణి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్లతో చేపట్టే దీక్షను కార్మికులు, ఇతర వర్గాలకు చెందిన వారు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఈపీ ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఫోర్‌మెన్ కౌన్సిలింగ్ పోస్ట్‌పోన్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

*కొత్తగూడెం, జూన్ 29 - ప్రభాతవార్త:*

ఈ నెల 28వ తేదీన జరగాల్సిన ఈపీ ఎలక్ట్రీషియన్, ఈపీ ఫిట్టర్, ఈపీ ఫోర్‌మెన్ కౌన్సిలింగ్ పోస్టుపోన్ చేసినందుకు ఐఎన్‌టీయూసీ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుంది. జనరల్ సెక్రటరీ త్యాగరాజు మాట్లాడుతూ.. ఏరియాల్లోని ఓపెన్‌కాస్ట్ మైన్‌లో టీటీసీ పూర్తి చేసిన టెక్నిషి యన్‌కు కౌనినసలింగ్ జరిపి సీనియార్టీ ప్రకారం పోస్టింగ్ చేయాల్సిందిగా ఐఎన్టీయూసి డిమాండ్ చేస్తుందన్నారు.

# ఉద్యోగ విరమణ అధికారికి ఘన సన్మానం

*భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్‌లో సుధీర్ఘ కాలంగా అనేక పదవులను నిర్వహించిన జీఎం పర్సనల్ కుమార్‌రెడ్డి ఈనెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న క్రమంలో భూపాలపల్లి ఏరియా యాజమాన్యం ఘనంగా సన్మానం చేసింది. సింగరేణి జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం పర్సనల్ కుమార్‌రెడ్డికి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పలు పదవులు నిర్వహించిన కుమార్‌రెడ్డి సింగరేణి యాజమాన్యం, సింగరేణి కార్మికులు, కార్మిక సంఘ నాయకులతో సత్సంబాలను కలిగి సింగరేణి సంస్థలో పారిశ్రామిక సంబందాలను మెరుగు పరచటంలో విశేష కృషి చేయటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు కవీంద్ర, రామలింగం, జోతి, ఎన్‌విరావు, విశ్వనాథ్, డాక్టర్ సురేష్, బి శివకేశవరావు, కృష్ణప్రసాద్, బి శ్యాంప్రసాద్, క్రాంతికుమార్, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, మోటపలుకుల రమేష్ పాల్గోన్నారు. అనంతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆద్వర్యంలో ఉద్యోగ విరమణ చేస్తున్న జీఎం కుమార్‌రెడ్డిని శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మేటి రఘోత్తంరెడ్డి, రత్నం సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, సాంబయ్య, రాంచందర్, కుమారస్వామి, వెంకటరాజం, దేవరకొండ మధు పాల్గోన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామికి భక్తిశ్రద్దలతో విష్ణుసహస్రానామర్చన

*గార్ల, జూన్29 ప్రభాతవార్త:*



తొలి ఏకాదశి పర్వదనాన్ని పురష్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి 108సార్లు విష్ణు సహస్రానామార్చన భక్తిశ్రద్దలతో జరిపించారు. తొలిఏకాదశి పండుగ సందర్బంగా తలంటు స్నానాలు ఆచరించి ఇంట్లో ఇంటిల్లిపాది పూజించుకొని భక్తులు దేవాలయాలలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించి పూలమాలలో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా రామనామ భక్త భజనమండలి భక్తులు స్వామి వారికి 108సార్లు సహస్రానామార్చనతో భజన జరిపించారు. ఆషాడమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే ఏకాదశిని తొలిఏకాదశి అంటారు. ఈరోజు శ్రీమహవిష్ణువు యోగనిద్ర లోకి వెళతాడని, తొలిఏకాదశి రోజు రోజంతా ఉపవాసం ఉండి జాగరణ చేసి మరునాడు ద్వాదశి రోజు ఉదయం విష్ణుమూర్తిని పూజించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి భోజనం చేస్తే జన్మజన్మాల పాపాలు తొలిగిపోతాయని పురాణాలు చెపుతున్నాయని అర్చకులు భక్తులకు సూచించారు. ఈకార్యక్రమంలో మాళోత్ రాములు నాయక్ మాణిక్యమ్మ దంపతులు, పరుచూరి కుటుంబరావు కనకమ్మ దంపతులు, బేతి వెంకటేశ్వరావు దంపతులు, పుల్లఖండం రమేష్‌బాబు, జక్కుల పాండురంగరావు, రాంబాయి, నాగమాల, మాధవరావు, కుమారి, వేమిశెట్టి శ్రీనివాస్, కవిత దంపతులు, కంఠంలక్ష్మీ, భక్తభజన మండలి సభ్యులు, భక్తులు తదితరులున్నారు.

## ఉద్యమ గాయకుడు సాయిచంద్‌కు క్రొవ్వొత్తులతో ఘననివాలి

*గార్ల, జూన్29 ప్రభాతవార్త:*

హఠాన్మరణం చెందిన ప్రముఖ ఉద్యమగాయకుడు రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్‌కు ప్రముఖులు, నాయకులు, యువత, అభిమానులు గురువారం రాత్రి స్థానిక అమరవీరుల స్థూపం వద్ద క్రొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా వారు సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలీ ఘటించారు. ఈకార్యక్రమంలో గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కందునూరి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, గిరిప్రసాద్, గిన్నారపు మురళి తారకరామారావు, గాజుల గణేష్, మారేడి రమేష్, గుండా శ్రీనివాస్‌రెడ్డి, భూక్య రాంసింగ్, నాగేశ్వరావు, మధు,అభిమానులు, తదితరులున్నారు.

## ఘనంగా త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం

*గార్ల, జూన్29 ప్రభాతవార్త:*

మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లీం సహోదరులు గురువారం భక్తిశ్రద్దలతో త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ముస్లీం సహోదరులు మత గురువు ఆద్వర్యంలో సాముహికంగా ప్రార్థనలు చేశారు. బక్రీద్ పర్వదినాన మక్కాలో నమాజ్ చేయడం ముస్లీంలు పవిత్రంగా భావిస్తారు. ఆనవాయితీ ప్రకారం సంపన్న కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమంది అన్ని పొట్టేల్లు బలి ఇవ్వాలి వాటి మాంసాన్ని 3భాగాలు చేసి ఒకభాగం తమ కుటుంబసభ్యుల కోసం, రెండవబాగం ఇరుగు పొరుగు, బంధుమిత్రులకు, 3వభాగం పేదలకు, ఫకీర్‌లకు, దానంచేయడం ఆనవాయితీ. ఉదయాన్నే నమాజ్ అనంతరం ముస్లీం సహోదరులు ఖుర్బాని ఇచ్చి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందువుల పర్వదినం తొలిఏకాదశి, బక్రీద్ ఒకేరోజున రావడం ఆలయాల్లో హిందువులు ప్రత్యేక పూజలు, మసీదులో ముస్లీం సహోదరులు ప్రార్థనలు చేశారు. సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, జడ్పిటీసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటీసిలు శీలంశెట్టి రమేష్, పసుపులేటి సుజాత, మాళోత్ వెంకట్‌లాల్, భట్టు నాగరాజు, అన్ని పంచాయితీల సర్పంచ్‌లు, మాజి సర్పంచ్‌లు, వివిద పార్టీల నాయకులు, వార్డుమెంబర్లు హిందువులు, ముస్లీం సహోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమలో ముస్లీంసహోదరులు మహ్మద్ షఫి, మౌలానా, యాకూబ్‌పాష, మండల కో ఆప్షన్‌మెంబర్ మహ్మద్ ఖదీర్, సలీం, అబ్దుల్లా, షేక్ బుడాన్, తదితరులు పాల్గొన్నారు.

## గాన గొంతుకకు ఘన నివాళి

*గార్ల, జూన్29 ప్రభాతవార్త:*

గుండెపోటుతో మరణించిన ప్రముఖ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పోరేషన్ చైర్మన్ గానగొంతుక సాయిచంద్‌కు మండల బిఆర్ఎస్‌పార్టి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ సూచనల మేరకు గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అద్యక్షతన గానగొంతుక సాయిచంద్ చిత్రంపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి శ్రద్దాంజలీ ఘటించారు. ఈసందర్బంగా లక్ష్మణ్‌నాయక్, ఉద్యమకారులు గట్టు అనంతరాములు, గాజుల గణేష్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో ఒకగొప్ప గానగొంతుకను కొల్పోయిందని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర పుననిర్మాణంలో ఆయనది ప్రముఖపాత్ర ఉందని, ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢసానుభూతి సంతాపాన్ని ప్రకటిఇంచారు. ఆయన స్వరానికి మరణం లేదని రాష్ట్రంలో అందరి హృదయాల్లో ఆయనపాడిన పాటలు నిలిచిపోతాయని కొనియాడారు. రైతుబంధు మండల అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, మండల నాయకులు కోట ఉత్తరయ్య, గుండా శ్రీనివాస్‌రెడ్డి, గూగుండ్ల పెద్దబాబు, తదితరులున్నారు.

# పాడు పట్టాల పంపిణీతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు



*మహబూబాబాద్, జూన్29, ప్రభాతవార్త*

పోడుభూముల పట్టాల పంపిణీతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపనున్నామని రాష్ట్ర గిరిజన, మహిళ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో ఈ నెల నేడు రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటిఆర్ పర్యటనను పురస్కరించుకొని తహశీల్దారు కార్యాలయ వద్ద పైలాన్, వెజ్ అండ్ నాన్‌వెజ్ మోడల్‌మార్కెట్ ప్రారంభోత్సవం, వైకుంఠదామం ప్రారంభోత్సవం, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ప్రారంభోత్సవం, ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ ఏర్పాట్లను కలెక్టర్ శశాంక, జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, ఎస్పి శరత్‌చంద్రపవార్, పార్లమెంట్ సభ్యులు మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పోడుపట్టాల మహాయజ్ఞం అద్భుతంగా కొనసాగుతుందని, ఎందరో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపబోతున్నామని అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు 2006 నుండి 2009 సంవత్సరం వరకు 8560మంది రైతులకు కేవలం 23ఏకరాలు మాత్రమే అందించడం జరిగిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజనుల ఆశయాలను పరిరక్షించే దిశగా శాశ్వత మన్నె భూ యజమానులుగా హక్కు కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోడుపట్టాల పంపిణీ చేపట్టి విజయం సాదించారన్నారు. మహబూబాబాద్‌లో రాష్ట్ర ఐటి, పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు గిరిజనులకు పోడు భూముల హక్కు పత్రాలను అందించడంతో పాటు రైతుబంధును కూడా అందజేయనున్నట్లు పెర్కొన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ స్టేడియంలో 15వేల మంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న పాత్రికేయులకు ఇళ్ల పట్టాల స్థల పరిశీలన కార్యక్రమం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భూమి దక్కే వరకు సిపిఐ పోరాటం ఆగదు

*కురవి, జూన్29, ప్రభాతవార్త*

భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు సిపిఐ నాయకత్వంలో పోరాటాలు కొనసాగుతూనె ఉంటాయని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలకేంద్రానికి చెరువలో 108సర్వే నెంబర్ గల తిర్లాపురం శివారు భూమిలో పేదలు ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకున్నారు. డబుల్‌బెడ్ రూంలు ఇస్తానని అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల నుండి పేదవారికి పెంటు భూమి కూడా ఇవ్వలేదని మండిపడ్డాడు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ భూమిని గుర్తించి పేదలకు ఇళ్ల స్థలాల కోసం పోరాటం ప్రారంభించడం జరిగిందని దీనిని ప్రభుత్వం గుర్తించి వెంటనే వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలు సంఘటితంగా భూమిని రక్షించుకోవడం కోసం ప్రభుత్వం నుండి ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోరాటానికి సిద్దమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో మండల కార్యదర్శి కర్ణం రాజన్న, పాగుల శ్రీనివాస్‌గౌడ్, నెల్లూరు నాగేశ్వర్‌రావు, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, తురక రమేష్, దొంతు రామ్మూర్తి, బస్వ కొమురయ్య, బుడమ వెంకన్న, కొత్త వీరేష్, మామిడాల మల్లయ్య, వీరయ్య, ఉమ, రుక్మిణి పాల్గొన్నారు.

## ప్రజల దహార్తిని తీర్చిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

*డోర్నకల్, జూన్29, ప్రభాతవార్త*

గడిచిన రెండు నెలలుగా ఆ గ్రామం త్రాగునీటికి తంటాలు పడింది. ఇటీవల ఆ హుణ్యతండా గ్రామాన్ని సందర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మిషన్ భగీరథ నీరు అక్కడి ప్రజలకు సరిపోవడం లేదని మంచినీటి కోసం రూ.5లక్షల నిధులు మంజూరు చేశారు. దీనిలో భాగంగా గురువారం గ్రామ సర్పంచ్ గుగులోతు దేవిశంకర్ బొడహట్యతండాలో మంచినీటి బావిని త్రవ్వించారు. సమృద్ధిగా జలాలు ఉబికి రావడంతో త్రాగునీటి కష్టాలు తీరినట్లే అని గ్రామప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు, సర్పంచ్ దేవిశంకర్‌కు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. తమ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఎంతగానో కృషిచేశారని, అంతర్గత రోడ్లు, రాముతండా నుండి పులిగుట్ట తండా వరకు రూ.60లక్షల వ్యయంతో బీటిరోడ్డు, మంచినీటి సరఫరాకు నిధులు మంజూరు చేయించారన్నారు.



నిత్యం అభివృద్ధికై పరితపించే ఎమ్మెల్యేను మరోమారు గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ బిక్షంరెడ్డి, ఉపసర్పంచ్ బొడ రమేష్, ఎంపిటిసి శ్రీను, వార్డు సభ్యుడు సీతారం, భూక్య నవీన్, బొడ రమేష్, బాలు, రాము, శ్రీను పాల్గొన్నారు.

## కురవి ఆలయంలో భక్తుల కిటకిట



*కురవి, జూన్29, ప్రభాతవార్త*

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో గురువారం కంబాలపల్లి ఏటి నుండి కొత్త నీటిని తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏటి నుండి తెచ్చిన నీటితో ఆలయ వంశంపారపర్యం అర్చకులు పెనుగొండ అనిల్, రమేష్, అర్చకులు స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనార్థం అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కురవి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో పెనుగొండ రమేష్, శివుడు, విజయ్, శ్రీనివాసులు, దుసకంటి విజయ్‌కుమార్‌శర్మ, తేజశర్మ, పుణ్యమూర్తి, ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



*డోర్నకల్, జూన్29, ప్రభాతవార్త*

పట్టణంలోని ముస్లిం సోదరులందరు బక్రీద్ పర్వదినం సందర్భంగా గురువారం ఉదయాన్నే స్నానాలు చేసి నూతన వస్త్రాలుధరించి అత్తరు చల్లుకొని ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని మసీదుల్లో ముస్లిం మతపెద్దలు ఖురాన్ చదివి వినిపించారు. అనంతరం ఖబరస్తాన్ చేరుకొని తమ పూర్వికులను స్మరించుకున్నారు.

## తొలి ఏకాదశి పూజలు

*నకిరేకల్, జూన్ 29 ప్రభాతవార్త :*

తొలి ఏకాదశిని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పట్టణంలోని శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాలలో కూడా తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి దేవాలయంలో విష్ణుసహస్రనామ పారాయణం, విశేష పూజలు నిర్వహించారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

*మరిపెడ, జూన్29, ప్రభాతవార్త*



త్యాగాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను గురువారం మున్సిపాలిటి కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలోని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు పరస్పరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా ముస్లింలకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్వదినం సందర్భంగా మసీదులను అందంగా అలంకరించారు. లక్ష్మారెడ్డి గార్డెన్స్‌లో సామూహిక ప్రార్థనలు చేశారు. తు ఖాన్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు డబుల్‌బెడ్‌రూంలు మంజూరు చేయాలి

*మరిపెడ, జూన్29, ప్రభాతవార్త*



అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం అబ్బాయి పాలెం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. తెలంగాణలో ఇల్లులేని నిరుపేదలు చాలామంది ఉన్నారని, వారందరికి గతంలో ఇండ్ల స్థలాలు ఇస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామి ఇచ్చినట్లు ఆయన పెర్కొన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నేటికి అర్హులైన పేదలందరికి ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే ఆధారంగా లక్షలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు లేవని తేలిందన్నారు. ప్రభుత్వం పేదలను గుర్తించి వారందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో నందిపాటి వెంకన్న, జినక సైదులు, జినక జామూర్తి, ఎర్ర వెంకన్న, బాలకృష్ణ, మైసయ్య,ఉదయ్, రవి, చంద్రశేఖర్, ఉపేందర్ పాల్గొన్నారు.

## కురవి ఎస్సైకి సిఐగా పదోన్నతి

*మహబూబాబాద్, జూన్29, ప్రభాతవార్త*



జిల్లాలోని కురవి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రాముకు సిఐగా పదొన్నతి రావడంతో గురువారం జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## మానుకోటలో ఘనంగా బక్రీద్ వేడుకలు



*మహబూబాబాద్, జూన్29, ప్రభాతవార్త*

జిల్లాకేంద్రంలో బక్రీద్ సందర్భంగా గురువారం ముస్లిం సోదరులతో మసీద్‌లు కిటకిటలాడాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పక్కన ఉన్న ఈద్గాలో ముస్లిం మతపెద్ద సహిద్ అహ్మద్ రిజ్వి, ముస్లిం సోదరులు కలసి ప్రార్థనలు చేశారు. మతాలకు అతీతంగా ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటపొలాలు సంమృద్ధిగా పండాలని ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నాపెద్ద తేడా లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ మసీదులల్లో ముస్లిం మతపెద్దలు ఖురాన్ చదివి వినిపించారు. ముస్లిలందరు ఖబరస్తాన్ వద్దకు వెళ్లి పూర్వికులను స్మరించుకున్నారు. ఇంటికి చెరుకొని కుర్బాని మూడు భాగాలుగా చేసి బందువులకు, పేద ముస్లింలకు పంచి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

# మూడోసారి గెలిపించుకుని మంత్రిగా చూస్తాం



నెల్లికుదురు, జూన్ 29, ప్రభాతవార్త
జన హృదయనేత, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ను మహ బాద్ శాశన సభ్యులుగా ముచ్చటగా మూడోసారి గెలిపించుకుని మంత్రిగా చూడటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని మండలంలోని బిఆర్ఎస్ యూత్ విభాగం మండల వర్కింగ్ అధ్యక్షులు యాదా రాజు తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.....నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజల పనులు, నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు పోతున్న స్థానిక ఎమ్మెల్యే శంకర్నాయక్ అఖండ మెజారీతో గెలిపించుకోవడానికి ప్రజలతోపాటు కేసిఆర్ పథకాలను అందుకున్న ప్రతి లబ్దిదారుడు ముందుకోస్తు న్నారన్నారు. మహబూబాద్ నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా బానోతు శంకర్నాయక్ గెలుపుఖాయం,మంత్రి కావడం ఖాయమని తన మనోభావాన్ని వ్యక్తపరుస్తూ,నేటి బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ మహబాద్ సమావేశానికి యువత తరలివెళ్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా బక్రీదు పండుగ

నర్సింహులపేట, జూన్ 29, ప్రభాతవార్త



ముస్లీంలు ఈద్ ఉల్ అధా( బక్రీద్)పండును పురష్కరించుకుని స్థానిక ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లీంలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ....భక్తి భావం,విశ్వాసం, కరుణకు సంకేతమైన ఈ పండుగను ముస్లీంలు భక్తి శ్రద్దలతో జరుపుకుంటారన్నారు. అల్లా అశీస్సులతో ప్రజలు,పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీంలు ఎండి సలీం,ఎండి అన్వర్, ఉద్దీన్, మనోహార్, ఎండి ఖాన్తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందించిన కాంగ్రెస్ నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కాంపల్లి రూపకు మంజూరైన ఎల్ఓసిని గురువారం గ్రామ సర్పంచ్ మంగ దామోదర్రెడ్డి అందించారు. ఎమ్మెల్యే శ్రీధర్బాబు ఆదేశాల మేరకు ఆసుపత్రిలో వైద్యఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.1,50,000 ఎల్ఓసిని అందించారు.ఈ సందర్భంగా బాధితురాలు ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కావటి భూమయ్య, తోకల మల్లేశ్, వార్డు సభ్యులు కావటి సందీప్, పోయిల శేఖర్, జంగిలి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కమాన్పూర్, ప్రభాతవార్త.



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్పూర్ మండలంలోని ఆలయాన్ని గురువారం భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని ఆదివరహ స్వామి ఆలయంను జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే మంథని సిఐ సతీష్ దంపతులు స్వామివారిని దర్శించుకొని టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## భక్తి భావంతో ఇస్కాన్ నగర సంకీర్తన

తొర్రూరు రూరల్, జూన్ 29, ప్రభాతవార్త



పూరిలోజరుగుతున్న జగన్నాద రథయాత్రను పురస్కరించుకొని అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం ఇస్కాన్ వారి కుకట్పల్లి శాఖ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలో బుధవారం రాత్రి పాలకేంద్రం నుండి గాంధీ సెంటర్ వరకు ఇస్కాన్ బాధ్యులు హరే రామ.. హరే కృష్ణ అంటు చేసిన నగర సంకీర్తన పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. రథయాత్రగా చేయాల్సిన కార్యక్రమం అనివార్య కారణాల వల్ల జరుగకపోవడంతో కృష్ణతత్వాన్ని ప్రజల్లో పెంపొందించే విధంగా నగర సంకీర్తన చేసినట్లు వారు తెలిపారు. భక్తులకు తిరునామం పెడుతూ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి రాంబాబు, తూర్పాటి వెంకటేశ్వర్లు, పేర్ల వెంకన్న, ఒకస మాత, రత్నమాత, అనంతలీలమాత, రఘునాథ్, ఉత్తమ్ అద్వైత తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్పిఎస్సి పరీక్షకోసం ప్రత్యేక బస్సులు

మంథని - ప్రభాతవార్త

జూలై 1 శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే టిఎస్పిఎస్సి గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం మంథని ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను నడిపించనున్నట్లు డిఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ పరీక్ష రాసే అభ్యర్థుల కోసం మంథనిలోని 3 పరీక్షకేంద్రాలతో పాటు పెద్దపల్లిలోని 14 పరీక్షకేంద్రాలకు, సెంటనరికాలనీలోని జెఎన్టియు పరీక్ష కేంద్రానికి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కరీంనగర్నుండి పెద్దపల్లి నుండి సెంటనరికాలనీ, మంథని వరకు ప్రత్యేక బస్సులు నడిపించటం జరుగుతుందని పరీక్ష అయిన తరువాత తిరిగి వారిని యధాస్థానాలకు చేర్చేవిధంగా బస్సులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఈదుల్ జుహ బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి, మండల కేంద్రంతో పాటు మండ లంలోని పలు గ్రామాలలో బక్రీద్ వేడుకలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపు కున్నారు. బక్రీద్ పర్వదినం పురస్క రించుకుని మైనార్టీ సహోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రార్ధనల అనంతరం ఒక్కరినొక్కరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన బక్రీద్ వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అజ్మతుల్లా హుస్సేనీలతో పాటు పలువురు మైనార్టీ సహోదరులు పాల్గొన్నారు.




## ఉద్యమకారుడు సాయిచంద్కు ఘన నివాళ్ళు

ఇనుగుర్తి, జూన్ 29, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుడు,గాయకుడు సాయిచంద్ ఆకస్మాత్గా గుండెపోటుతో మరణించడంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటం వద్ద ఘన నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి, పార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య, ఎంపిటిసి పింగిలి రజిత,శ్రీనివాస్తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుక

నర్సింహులపేట, జూన్ 29, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామితోపాటు శివాలయం,తిరుపతమ్మ గుడిలో, లక్ష్మీనర్సింహ స్వామి ఆలయాల్లో గురువారం ఘనంగా తొలి ఏకాదశి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ బొల్లం రమేష్ బాబు, శివాలయం అర్చకులు దేవేదంర్ శర్మ, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ శేఖర్,ఆలయ అర్చకులు నందనాచార్యులు,రాంబాబులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## వకీలుపల్లి గనిలో స్వచ్ఛతా పక్వాడా

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో గురువారం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. గని మెనేజర్ రవి కిరణ్ ఉద్యోగులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గని సైట్ ఆఫీస్, ఫిట్టర్, ఎలక్ట్రిషన్ గదుల ముందు పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో ఓఎస్ రామ్కుమార్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, పిట్ ఇంజనీర్ జలపతి,పిట్ సెక్రటరీ మల్లికార్జున్, సీనియర్ అండర్ మెనేజర్ అజయ్ కుమార్, వకీలుపల్లి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకదశి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో ఘనంగా ఏకదశి సందర్భంగా పాండు రంగా ఆలయం,పలు అలయలో భక్తుల రద్దీతో కిటకి టలాడాయి. అలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండు రంగా అలయంలో మాజి కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.

# మా భూములు మా పేరుమీద చేయండి

## లైన్‌తండా గిరిజనుల వేడుకోలు





గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త

యాభయ్యేళ్లకు పైబడి సాగు చేసుకుంటున్న తమ వ్యవసాయ భూములను అర్ధాంతరంగా తమ పేర్ల మీద పట్టా లేకుండా చేసారని, తాము సాగు చేసుకకంటున్న భమూలను తమ పేరుమీదనే రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని మండలంలోని లైన్‌తండా గిరిజన రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు గురువారం స్థానిక విలేకరుల ముందు తమ గోడు వినిపించి సాగు భూముల్లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తండాకు చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు గుగులోతు దాన్య, దారావత్ కిషన్‌నాయక్‌లు మాట్లాడుతూ సీతానాగారం రెవెన్యూ గ్రామ పరిధిలోని లైన్‌తండా శివారులో వంద మంది రైతులు సాగు చేసుకుంటున్న 277 ఎకరాల సాగుభూములు 1955 నుండి 2003 వరకు రెవెన్యూ రికార్డులలో గిరిజన రైతుల పేరు మీదనే ఉండేవని, ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత పట్టాదారులుగా ఉన ్న గిరిజన రైతుల పేర్లు తొలిగించారన్నారు. దీని వల్ల తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పట్టాదారు పాసుపుస్తకాలు పొందలేకపోయామన్నారు. భూమి శిస్తులు కూడా క్రమం తప్పకుండా చెల్లించడం జరిగిందన్నారు. సాదాబైనామాలో గిరిజన రైతులకు అన్యాయం జరిగిందన్నారు. దీనిపై అనేక పర్యాయాలు రెవెన్యూ అధికారుల ధృష్టికి తీసుకువెళ్లినప్పటికీ భూములు కోర్టు వివాదంలో ఉన్నాయని చెపుతున్నారన్నారు. కానీ తాము అడుగుతున్న భూములకు సంబంధించిన సర్వే నంబర్‌కు కోర్టులో కేసు నడుస్తున్న సర్వే నంబర్‌కు సంబంధం లేదని తెలిపారు. ఈ విశయాన్ని 2021లో అప్పటి తహసిల్దార్ జిల్లా కలెక్టర్‌కు నివేదిక కూడా ఇవ్వడం జరిగిందన్నారు. సీతానాగారం గ్రామానికి చెందిన ఓ వ ్యక్తి నుండి తమ పూర్వికులు 17 మంది ఖరీదు చేసిన భూములు వారసత్వంగా రెవెన్యూ రికార్డులలో నమోదవుతూ వస్తున్నాయన్నారు. 2003-04 తర్వాత పట్టాదారు కాలం నుండి గిరిజనుల పేర్లు తొలిగించారని ఆరోపించారు. రెవెనూ ్య శాఖ వారి తప్పిదం వల్ల జరిగిన పొరపాటును ఇప్పటికైనా సవరించి గిరిజన రైతుల పేరుమీదనే పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని రైతులు డిమాండ్ చేసారు.

# రైతులకు చిరుధాన్యాలపై అవగాహన




గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త

లోడి సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కలిగించారు. మండలంలోని సీతానాగారం శివారు ఆదివారం పేట తండాలో గురువారం ఆ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి, కారిదాస్ ఇండియా స్టేట్ అసోసియేట్ సైమన్‌లు మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల సాగు చేసి ఆ పంటలను తిని ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. చిరుధాన్యాల్లో ఖనిజాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రసాయన ఎరువులు వాడి పండించిన పంటలను తినడం వల్ల ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఈ సందర్బంగా ఆదివారంపేట తండా, పాల్తియాతండా, తాళ్లపాటితండా రైతులు 33 మందికి చిరుధాన్యాల విత్తనాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సురేష్, పిచ్చిరెడ్డి,

## గృహలక్ష్మీ బీసీ కుల వృత్తుల పథకాలపై మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం మధ్యతరగతి కులస్థుల సొంతింటి కల నెరవేర్చేందుకు గృహలక్ష్మీ పథకం కింద మూడు లక్షల ఆర్థిక సహాయం బీసీ కులాల కల వృత్తులను ప్రోత్స హించేందుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని జీవో జారీ చేయడం పై పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు పథకాలపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. గురువారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది టిఆర్ఎస్ పార్టీ అని అధికారంలోకి రాని పార్టీల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందితే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు రావని గ్రహించి పథకం ప్రకారం సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దన్నారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తులందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం మంజూరు అయ్యాయని తెలియగానే మాజీ ఎమ్మెల్యే జీర్ణించుకోలేక రాజకీయ గ్రామాలకు తెరలేపాడని విమర్శించారు.

## మహాలక్ష్మి ఆలయంలో అఖండ భజన కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో శ్రీమహాలక్ష్మి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాలు సమృదిగా కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సకల సౌభాగ్యాలు వర్ధిల్లాలని దీవించాలని 24 గంటల భజన కార్యక్రమాన్ని స్థానిక మహాలక్ష్మి దేవాలయంలో సాధు భజన మండలలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు పులి సత్యంగౌడ్, సిరికొండ శ్రీనివాస్, చిలుక పెంటయ్య, సిర్రం తిరుపతి, గొట్టె ప్రభాకర్, మార్త సత్తయ్య, రాకేష్, డిష్ రాజు, సాధు సజ్జన భజన మండలి సభ్యులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భజన మండలి సభ్యులు, పాల్గొన్నారు.

## ఆలయంలో తొలిఏకాదశి పూజలు



గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త

తొలిఏకాదశి పర్వదిన వేడుకలను గురువారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్స రం ఆషాఢ శుద్ద ఏకాదశిని తొలి ఏకాదశి పండుగగా జరుపుకోవడం హిందువుల సాంప్రదాయంగా వస్తున్నది. ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు, ఉపవాసాలు పాటిస్తారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం, సనాతన శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని దేవతలకు మొక్కుకున్నారు. లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామి ఉత్స వ విగ్రహాలకు పంచామృతాభిషేకం నిర్వహించి అష్టోత్తరనామ పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా పట్టణంలోని గొల్లగూడెం వాసులు తొలిఏకాదశి పండుగ జరపుకొని బీరన్న దేవుడికి బోనాలు సమర్పించారు.

## గూడూరులో ఘనంగా బక్రీద్ వేడుక




గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త

బక్రీద్ పర్వదినాన్ని గురువారం మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఖుర్బానీలు సమర్పించి మండలంలోని వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి చేరుకున్న ముస్లిం సోదరులు పాకాల వాగు ఒడ్డున ఉన ్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పరస్పర ఆలింగనాలతో పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్, తొలిఏకాదశి పండుగలు ఒకేరోజు రావడంతో హిందూముస్లింలు పండుగ వేడుకల్లో బిజీబిజీగా గడిపారు.

## కనువిందు చేసిన వరదగూడు

గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త

ఆకాశంలో అద్భుతం ఆవిష్కృతమైంది. మధ్యాహ్నం వేళ ప్రకాశిస్తున్న సూర్యుడి చుట్ట ఏర్పడిన రంగురంగుల వలయాకారం గూడూరు వాసులకు కనువిందు చేసింది. ఈ దృశ ్యం గురువారం మద్యాహ్నం కనిపించింది. కాగా తొలిఏకాదశి పర్వదినంరోజు ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం కనిపించిన ఈ సుందర దృశ్యం భగవంతుడి లీలగా భక్తులు భావించి ఆనంద పరవశులయ్యారు. అయితే శా స్త్రప్రకారం సూరు ్యడి చుట్టు వివిధ వర్ణాలతో వలయం ఏర్పడడాన్ని 'సన్‌హాలో' గా '22 డిగ్రీ హాలో'గా పిలుస్తారట. వాతావరణంలో ఉండే లక్షలాది షట్భుజాకారపు మంచు స్పటికాల గుండా కాంతి ప్రయాణించినప్పుడు కాంతి వక్రీభవనం చెందడం వల్ల ఈ వలయాలు ఏర్పడతాయంటారు. కాగా మన పూర్వికులు ఈ వలయాకారాన్ని వరదగూడుగా కూడా పిలిచేవారని చెపుతున్నారు.



# అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం ఆక్రమణ

**అడ్డుకున్న అంబేదర్కర్ నాయకులు**

**పాతిని పెన్సింగ్ తొలగించిన వైనం**

**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి గ్రామ సమీపంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం ఆక్రమణను అంబేద్కర్ సంఘం నాయకులు అడ్డుకున్నారు. అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం ప్రభుత్వం కేటాయించగా, ఆ స్థలంను కొంత మంది ఆక్రమించి చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేశారనే సమాచారంతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, తెలంగాణ ప్రజాసేన, అంబేద్కర్ భవన నిర్మాణ సమితి నాయకులు అక్కడికి చేరుకొని బలంగా నినాదాలు చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ స్వామితో మాట్లాడగా పోలీస్ సిబ్బంది వచ్చి ఫిన్షింగ్ తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ నిర్మాణ సమితి



చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ, తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మకంటి రమేష్ వర్మ, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ బట్టు మమత మాదిగ, టిఎంఆర్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బోడ రాములు, మాదిగ డిఎస్‌పి నాయకులు పసుల సాగర్ మాదిగ, జేరుపోతుల కరుణాకర్ మాదిగ, ములుగు మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కనకం దేవదాసు మాదిగ, నాయకులు ఇంజమ్ కొమురయ్య మాదిగ, అలువాల రాజ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బీరన్నబోనాల వేడుకలు



**చెన్నారావుపేట, జూన్ 29, ప్రభాతవార్త**
భీరన్న బోనాల వేడుకలు మండలంలో గురువారం భక్తి శ్రద్ధలతో జరిగాయి. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండ కేంద్రం చెన్నారావుపేటలో గొల్ల కురుమలు వేడుకలు చేపట్టారు. వారంతా పిల్లా పాపలతో బోనాలతో బీరన్న గుడి వద్దకు తరలివెళ్లారు.తమ కుల దైవమైన భీరన్నకు బోనాలు, మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే స్వామివారికి దూప దీప నైవేద్యాలు సమర్పించి పిల్లా పాపలతో కుటుంబ సభ్యులు చల్లంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద కుండె కట్యయ్య, గొల్ల రవి, కుండె సురేష్, కుండె పోషాలు, కుండె కొమురయ్య, సుధాకర్, కుమారస్వామి, మంగ సదయ్య, రవితేజ, సాంబయ్య, కొమురయ్య, వీరస్వామి, మజ్జిగ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే కట్టయ్యపల్లిలో బీరన్న వేడుకలు ఘనంగా జరిగాయి. గొల్ల కురుమలు బోనాలతో ఆలయం వద్దకు తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు వారు డోలు చప్పులు, నృత్యాలతో సందడి చేశారు. స్వామివారికి బోనాల చెల్లించి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద కోరె వెంకటయ్య, కోరె మల్లయ్య, కెంచ కుమారస్వామి, కోరె కుమారస్వామి, మండల ఐలుమల్లు, కంకల మల్లయ్య, మండల మల్లయ్య, అన్న మహేష్, మంగ సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ కులస్తులకు అండగా ఉంటాం



**దుగ్గొండి, జూన్ 29, ప్రభాతవార్త**
కురుమ కులస్తులకు అండగా ఉంటానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం భీరన్న బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కురుమ కులస్తులు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో, నృత్యాలతో భారీగా తరలివెళ్లారు.పిల్లా పాపలు చల్లంగా ఉండాలని బీరన్నను వేడుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కురుమ కులస్తులకు అండగా ఉంటూ అనునిత్యం సేవలందిస్తామన్నారు. అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. బోనాలతో మహిళలు బీరన్న దేవుని వద్దకు వెళ్లి మొక్కులు అప్పచెప్పుకొని ఆ దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కూస సమత రాజు, తిరుపతిరెడ్డి, ఇట్టెబోయిన స్వామి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వరరావు, ఎంపిటిసి పిండి కుమారస్వామి, తోటకూరి రాజు, సతీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపిలు రెండు దొందు దొందే

**- జోడో యాత్రలో దొంతి**

**చెన్నారావుపేట, జూన్ 29, ప్రభాతవార్త**
ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేయడంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్ర మండలంలోని మాధవనగర్ కాలనీ, ఎల్లాయిగూడెం, చెరువుకొమ్ముతండా, పదహారు చింతల్‌తండా, నక్కలగుట్టతండా, బోడమాణిక్య తండాలో కొనసాగింది. ఆయా తండాల్లో యాత్రలో పాల్గొన్న దొంతికి కార్యకర్తలు, గిరిజనులు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేసుకుంటూ కోలాహలం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలను కాపాడుకునేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలోతో జతకట్టిందన్నారు. బిజెపికి బిఆర్ఎస్ ఎప్పుడు జత కలిసే ఉందంటున్నారు. వివిధ వర్గాలకు రిజర్వేషన్లు పెంచడంలో ప్రభుత్వాలను మోసం



చేస్తున్నాయన్నారు. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సుస్థిర పాలన లభిస్తుందన్నారు. పేద ప్రజలు ఎల్లప్పుడు కాంగ్రెస్ వైపు అండగా నిలుస్తారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. ప్రజా సంక్షేమాన్ని కాపాడే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వాల వైఫల్యాలు ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక..**

కాగా బిఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన యువ నాయకుడు ఈశ్వర్ దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అద్యక్షులు గోపాల్‌నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సాంబయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, కిరణ్‌గౌడ్, భద్రునాయక్, ఎంపిటిసి రమాబాయిమైబూసింగ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమిరోద్దిన్, భూక్య మోహన్‌నాయక్, ధన్‌సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కనుకమల్లు, బానోతు రమేష్, రాందాస్, నర్సునాయక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, అధ్యక్షులు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ట్రైనీ ఐపీఎస్ అధికారి



**వరంగల్, జూన్ 29, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ సెక్వార్ స్థానిక ఎస్ఐ జే.పరమేష్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసి పెండింగ్లో ఉన్న ఫైన్లను కట్టించారు. వాహన దారులతో మాట్లాడుతూ లైసెన్స్ కాగితాలను సక్రమంగా చూసుకొని ఎప్పటికప్పుడు క్లియర్‌గా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. రెండు గంటల సేపు మండల కేంద్రంలో పోలీస్ అధికారులు వాహన దారులకు చుక్కలు చూపించారు.

## ముస్లిం సోదర సోదరీమనులకు శుభాకాంక్షలు



**వరంగల్, జూన్ 29, ప్రభాతవార్త**
ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉన్న ఈద్గాలను మాజీ మంత్రివర్యులు కొండా సురేఖ పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించడం కోసం నమ్మిన సిద్దాంతాలకు కన్న ప్రేమను సైతం బలిచ్చేందుకు సిద్ధమైన అబ్రత్ ఇబ్రాహీన త్యాగాల నిరతిని స్పూర్తిగా తీసుకుందాం. సాటివారి కష్టాలను సామాజికంగా పంచుకొని వీలైనంత వరకు చేయూతను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేష్, మడిపల్లి కృష్ణ, మీసాల ప్రకాష్, నారగోని మురళీగౌడ్, వరంగల్ కాంగ్రెస్ పార్టీ సిటి అధ్యక్షురాలు నారగోని స్వప్నగౌడ్, సయ్యద్, వసీం, రేణిగుంట్ల శివ, శ్రీధర్, సాజిత్, సత్తార్, సంపత్, షేర్ల కిషోర్, వినోద్, దాసరి రాజేష్, లాజర్, బొట్ల సదానందం, కూరతోట సదానందం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చేరాలును సన్మానించిన అంబేడ్కర్ నాయకులు

**ఎల్కతుర్తి, జూన్ 29, ప్రభాతవార్త**
మండలంలోని సూరారం గ్రామానికి చెందిన మ్యాకల చేరాలు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనందుకు చేరాలును హన్మకొండలోని రాష్ట్ర జిల్లా అంబేద్కర్ నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, అంబేద్కర్ నాయకులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

